
షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక




సంపుటి : 1 సంచిక : 290 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ బుధవారం 4 సెప్టెంబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 290 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Wednesday 4 September 2024 PAGES : 8 PRICE : 5/-

## ఆప్‌తో పొత్తుకు కాంగ్రెస్ కసరత్తు

- మరో నెలలో హరియాణ అసెంబ్లీ ఎన్నికలు
- ఇక 30 స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసిన కాంగ్రెస్ పార్టీ త్వరలో జాబితాను విడుదల
- ఆప్‌తో ఎన్నికల పొత్తుకు సంబంధించి చర్చలపై కాంగ్రెస్ అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు
- హరియాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి దీటైన పోటీ ఇవ్వడం ద్వారా విపక్ష ఇండియా కూటమి పటిష్టంగా ఉందనే సంకేతాలు
- పంజాబ్‌లో 90 అసెంబ్లీ స్థానాలకు గాను ఆప్ అభ్యర్థులకు 3, 4 స్థానాలు



## 'అపరాజిత' బిల్లుకు బెంగాల్ అసెంబ్లీ ఏకగ్రీవ ఆమోదం

- అత్యాచారాలు మానవత్వానికి మాయని మచ్చ
- అలాంటి నేరాలకు అట్టుకట్ట వేసేందుకు సామాజిక సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉంది
- సీబీఐ నుంచి న్యాయం కోరుతున్నామని, దోషులకు మరణశిక్ష విధించాలని తాము కోరుతున్నాం
- 'అపరాజిత' బిల్లుతో సత్వర విచారణ, బాధితులకు న్యాయం లభిస్తుంది
- బిల్లు పాస్ కాగానే ప్రత్యేక అపరాజిత టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు



# ఎవ్వరినీ వదలను



- మంత్రులు, అధికారులకు సీఎం స్ట్రాంగ్ వార్నింగ్..
- సరిగా పని చేయకుంటే ఎవ్వరినీ వదలబోం
- విపత్తు నిర్వహణలో సరిగ్గా పని చేయకుంటే, మంత్రులకైనా వేటు తప్పదు
- ప్రభుత్వ వ్యవస్థ 5ఏళ్లుగా పక్షవాతం వచ్చినట్లుగా పడి ఉందని ఒకింత అసహనం
- వరద సహాయక చర్యల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు
- బాధితులను ఆదుకునేందుకు సర్వ శక్తులూ ఒడ్డుతున్నాం
- ప్రజలకు నష్టం జరిగితే సహించేది లేదు
- మీడియా సమావేశంలో సీఎం నారా చంద్రబాబు నాయుడు స్పష్టీకరణ

**అమరావతి**

విపత్తు సమయంలో సరిగా పని చేయకుంటే ఎవ్వరినీ వదలబోనని సీఎం చంద్రబాబు తెలిపారు. రెండు రోజు వరద ప్రభావిత ప్రాంతాల్లో చంద్రబాబు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మంత్రులు, అధికారులకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. విపత్తు నిర్వాహణలో సరిగ్గా పని చేయకుంటే, మంత్రులకైనా వేటు తప్పదని హెచ్చరిస్తున్నానని చంద్రబాబు తెలిపారు. జక్కంపూడిలో విధులు సరిగా నిర్వర్తించని ఓ అధికారిని ఇప్పటికే సస్పెండ్ చేశానన్నారు. వీఆర్‌లో పెట్టిన అధికారులు విపత్తు నిర్వహణ బాధ్యతల్లో సక్రమంగా విధులు నిర్వర్తించలేదనే ఫిర్యాదులు ఉన్నాయన్నారు. దీనిపైనా విచారణ జరిపిస్తున్నానని చంద్రబాబు పేర్కొన్నారు. క్లిష్ట పరిస్థితుల్లో వివాదాస్పద అధికారులకు బాధ్యతలు అప్పగింత మంచి ఉద్దేశంతో జరిగిందా? లేక ఓవర్ లుక్‌లో అయిందా? అనేది - మిగతా3లో



## వరద బాధితులకు రూ.1 కోటి సాయం ప్రకటించిన జగన్

- ఎలా ఇవ్వాలో ఇంకా నిర్ణయించలేదని వెల్లడి
- నేడు పార్టీ సీనియర్ నేతలతో జగన్ సమావేశం
- విజయవాడ వరదలపై చర్చ
- వరద బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైందన్న జగన్

**తాడేపల్లి**

వైసీపీ అధ్యక్షుడు జగన్ పార్టీ సీనియర్ నేతలు, ఎన్టీఆర్ జిల్లా వైసీపీ నేతలతో తాడేపల్లిలో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో సజ్జల రామకృష్ణారెడ్డి, బొత్స సత్యనారాయణ, కారుమూరి, కురసాల కన్నబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగన్ వరద బాధితులకు రూ.1 కోటి సాయం ప్రకటించారు. అయితే, ఆ సాయం ఏ రూపంలో, ఎలా ఇవ్వాలనేది పార్టీ నాయకులతో - మిగతా3లో

## జెత్వానీని కట్టడి చేసేందుకు జగన్, జిందాల్ ప్లాన్



- ఇద్దరు కుమార్తెలున్న జగన్...
- హీరోయిన్ జెత్వానీ గురించి ఎందుకు ఆలోచించలేదు
- జగన్‌కు తెలియకుండానే ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు వ్యవహరిస్తారా? అని ప్రశ్న
- జెత్వానీ కోసం పోరాడేందుకు సిద్ధమని వ్యాఖ్య

**కడప**

నటి కాదంబరి జెత్వానీని కట్టడి చేయడానికి మాజీ ముఖ్యమంత్రి జగన్, పారిశ్రామికవేత్త సజ్జన్ జిందాల్ కలిసి ప్లాన్ చేశారని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు షర్మిల ఆరోపించారు. యాక్టింగ్ ఫీల్డ్ లోకి వచ్చి ఎదగాలనుకున్న జెత్వానీని మానసికంగా వేధించారని చెప్పారు. ఆమె కేసు పెట్టబోతే నిర్బంధించి వేధించారని అన్నారు. ఉన్నత కుటుంబానికి చెందిన జెత్వానీని ఇక్కడకు తీసుకొచ్చి అరెస్ట్ చేశారని మండిపడ్డారు. బాలీవుడ్ నటి కాదంబరి జైత్వాల్ వ్యవహారంపై ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల తీవ్రంగా స్పందించారు. ఈ కేసులో నాటి సీఎం వైఎస్ జగన్ అనుసరించిన వ్యవహార శైలిని తూర్పారబట్టారు. ఆయనకూ ఇద్దరు బిడ్డలున్నారు కదా? జైత్వాల్‌కు జరిగిన అన్యాయంపై ఎందుకు స్పందించలేదని అని ప్రశ్నించారు. - మిగతా3లో

## విజయవాడలో విద్యుత్ పునరుద్ధరణ పనుల్లో అపశృతి

- వరద ముంపు ప్రాంతాల్లో నిలిచిన విద్యుత్
- యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ పనులు.. లైన్ మన్ మృతి
- వరదకు కొట్టుకుపోయి కోటేశ్వరరావు అనే లైన్ మన్ మృత్యువాత
- దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి





## ఫేక్ ప్రచారాలను మానుకోవాలి

- ఐదేళ్లు బుడమేరును గాలికొదిలేసిన జగన్...
- ఇప్పుడు బురద చల్లేందుకు వస్తున్నారు: పల్లా శ్రీనివాస్
- ఏరోజూ సాయంత్రం 5 తర్వాత జగన్ బయటకు రాలేదన్న పల్లా
- బుడమేరు నీటిని డైవర్ట్ చేశారని జగన్ చెప్పారంటూ మండిపాటు

# విజయవాడలో వరద ఉధ్ధృతి తగ్గుతోంది

- విజయవాడలో క్రమంగా సాధారణ పరిస్థితులు
- 8.5 లక్షల ఆహార ప్యాకెట్లు పంపిణీ చేశామన్న మంత్రి నారాయణ
- విజయవాడలో కాలువల్లో పూడిక పేరుకుపోయిందని వెల్లడి
- రేపటి నుంచే పూడిక తొలగిస్తామని స్పష్టీకరణ



**విజయవాడ**

ప్రకాశం బ్యారేజి వద్ద వరద ఉద్ధృతి క్రమంగా తగ్గుతోంది. నిన్న 11 లక్షల క్యూసెక్కుల నీటి ప్రవాహం ఉండగా, నేడు అది 7 లక్షలకు తగ్గింది. అటు విజయవాడ నగరంలోనూ పరిస్థితులు కొద్దిగా మెరుగయ్యాయి. ఈ నేపథ్యంలో, మంత్రి నారాయణ మాట్లాడుతూ, విజయవాడలో వరద ఉద్ధృతి తగ్గుతోందన్నారు. వరద బాధితులందరికీ ఆహారం అందేలా ఏర్పాట్లు చేశామని చెప్పారు. ఇవాళ 8.5 లక్షల భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశామని తెలిపారు. అదే సంఖ్యలో అల్పాహార పొట్లాలను కూడా అందజేశామని మంత్రి నారాయణ వివరించారు. - మిగతా3లో

# ఎవ్వరినీ వదలను..

-మొదటిపేజీ తరువాయి

పరిశీలిస్తున్నామని చంద్రబాబు తెలిపారు.ఏ రకంగా బాధ్యతలు అప్పగించినా పని చేయాలనే మానవత్వం సదరు అధికారులకు ఉండదా? అని ప్రశ్నించారు. టోల్ ఫ్రీ నంబర్‌లు పనిచేయట్లేదనే ఫిర్యాదును అంగీకరిస్తున్నానని చంద్రబాబు తెలిపారు. ప్రభుత్వ వ్యవస్థ 5ఏళ్లుగా పక్షవాతం వచ్చినట్లుగా పడి ఉందని ఒకింత అసహనం వ్యక్తం చేశారు. కొత్త కంట్రోల్ రూమ్ వ్యవస్థ పెట్టి వెంటనే సమస్య పరిష్కరిస్తానన్నారు. బ్యారేజీ వద్దకు బోట్లు ఎలా కొట్టుకొచ్చాయని విచారణ జరిపిస్తున్నామని చంద్రబాబు తెలిపారు. తప్పుడు వార్తలు ఇచ్చి ఓ వర్గం మీడియా ఇంకా పరువు పోగొట్టుకోవద్దని హెచ్చరించారు.

ఉదయం నుంచి జరిగిన ఆహారం పంపిణీ వివరాలను సీఎం చంద్రబాబు అధికారులను అడిగి తెలుసుకున్నారు. టెలికాన్ఫరెన్స్ ద్వారా విధుల్లో ఉన్న అధికారులు, ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. 5 హెలీకాప్టర్ల ద్వారా ఆహార పంపిణీ జరుగుతోందని సీఎంకు అధికారులు తెలిపారు. హెలికాప్టర్, పడవలు, ట్రాక్టర్ల ద్వారా ఉదయం నుంచి ఆహారం, నీళ్లు అందిస్తున్నామని వివరించారు. 5 లక్షల ఆహారం, నీళ్ళ ప్యాకెట్లు సిద్ధం చేసి పంపిణీ చేశామని చంద్రబాబుకు అధికారులు తెలిపారు.100 శాతం ఆహారం పంపిణీ జరగాలని అధికారులను చంద్రబాబు ఆదేశించారు. ఎన్డీఆర్ఎఫ్ బృందాలు చేరుకోలేని చోటకు హెలికాప్టర్లు, డ్రోన్ల ద్వారా మూడు పూటలా ఆహారం అందించాలని తెలిపారు. 36 డివిజన్లలో విధుల్లో ఉన్న అధికారులే ఆహార పంపణీకి బాధ్యత వహించాలని చంద్రబాబు ఆదేశించారు.

క్షేత్ర స్థాయిలో పర్యటించి బాధితులకు ఆహారం అందజేస్తున్నాం. విపరీతంగా వచ్చిన వరదతో మూడు రోజులుగా ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. వారిని ఇబ్బందుల నుండి బయటకు తెచ్చేందుకు సర్వశక్తులు ఒడ్డుతున్నా. 6 హెలికాప్టర్లు, 30 డ్రోన్లు తెప్పించి బాధితులకు ఆహారం అందజేస్తున్నాం. 179 సచివాలయవాల పరిధిలో...ఒక్కో సచివాలయానికి ఒక సీనియర్ అధికారిని నియమించాం. బాధితుల వద్దకు ట్రాక్టర్లు, వ్యాన్లు, ప్రొక్లెయిన్లు, బోట్లు...ఎలా వెళ్లడానికి సాధ్యమైతే ఆ విధంగా వెళ్లేందుకు ఏర్పాట్లు చేశాం. 32 మంది ఐఏఎస్ అధికారులు విధుల్లో ఉన్నారు. 10 జిల్లాల నుండి బాధితుల కోసం ఆహారం తెప్పిస్తున్నాం. మూడు పూటలా బాధితులకు ఆహారం అందిస్తున్నాం. చివరి వ్యక్తి వరకూ సాయం అందిస్తాం. నా సర్వశక్తులొడ్డైనా బాధితులను ఆదుకుంటా. రెండు రోజులు ఇబ్బంది పడ్డారు...ఇక ఇబ్బంది పడటానికి అవకాశం ఉండకూడదు. ఇప్పటికే అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాను...వాటిని పాటించకపోతే కఠిన చర్యలకు తీసుకోవడానికి వెనకాడను. ఆహార సరఫరా సమయంలో బాధితులు ఎక్కువగా గుమికూడకుండా ఉంటే మీరుండే ప్రాంతానికే తీసుకొచ్చి అందిస్తాం. ఒక్కో బోటులో నలుగురు సిబ్బంది, ఒక ఆక్టోపస్, ఒక గ్రేహౌండ్ ఉంటారు. సరిగా పనిచేయని పోలీసులను కూడా హెచ్చరిస్తున్నా...ప్రజలకు నష్టం జరిగితే ఊరుకునేది లేదు. రెండు రోజులుగా వరద బాధిత ప్రజలు పడుతున్న బాధలు నేను నేరుగా చూశాను.

బిడ్డను బతికించుకోవడానికి భార్యను భర్త వదిలి రావాల్సి వచ్చిందంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో మనం అర్థం చేసుకోవాలి. వృద్ధులు నడవలేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి ఇంట్లోకి నీళ్లతో పాటు పాములు వచ్చి చేరుతున్నాయి...దీంతో భయాందోళనకు గురవుతున్నారు.



ప్రతి కుటుంబం బాధలో ఉంది..మానవతా దృక్పదంతో పని చేద్దాం. బాధితులు కూడా ఐవీఆర్ఎస్ కాల్ కు సరైన సమాధానం ఇవ్వండి. ఎక్కడ ఆహారం అందలేదో అక్కడికి అధికారులను పంపుతాం. విపత్కర పరిస్థితుల్లో ఉన్నప్పుడు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలి. మూడు రోజులుగా వదర ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తున్నా....ఇక నుండి ఎవ్వరు పని చేయకపోయినా కఠిన చర్యలు ఉంటాయి. మానవతా దృక్పదంతో పనిచేసే ప్రభుత్వ ప్రతిష్ట పెంచుకుందాం. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు సర్వశక్తులు ఒడ్డి కాపాడాలి. నిర్లక్ష్యంగా వ్యవహరించడం మంచిది కాదు. బాధితుల కోసం ఎంతైనా ఖర్చు చేస్తాం. బాధితులంతా సంయమనం పాటించాలి...అరగంట ఆలస్యమైనా అందరికీ న్యాయం చేస్తాం. రాష్ట్రంలోని ప్రజలకు కూడా పిలుపునిస్తున్నా...సమాజంలో బాధ్యత కలిగిన మనం బాధితులకు అండగా నిలవాల్సిన అవసరం ఉంది. ఏ విధంగా సాయం అందిస్తారో మీ ఇష్టం. సాటి మనిషి ఇబ్బందుల్లో ఉన్నప్పుడు భోజనం అందిస్తారా, నిత్యావసర సరకులు అందిస్తారా, పరామర్శించి ధైర్యం చెప్తారా...ఏదైనా మీ శక్తి మేరకకు చేయండి. సమాజం బాగుంటేనే మనం బాగుంటాం. మేము చేయాల్సిన పనులన్నీ చేస్తున్నాం.

### వారిది చెత్త రాజకీయం

కొందరు చెత్త రాజకీయాలు చేయకుండా ప్రజాహితం కోసం పనిచేయాలి. ఆపద సమయంలో కుట్రలు జరుగుతున్నాయి. అధికారులు బాధ్యటాయితంగా పనిచేయాలి. సహాయకచర్యలకు భంగం కలిగించి ప్రభుత్వానికి చెడ్డ పేరు తేవాలని కుట్రలు జరుగుతున్నాయి. ఇలాంటి వాటిని సాహించేది లేదు. మీడియా ప్రతినిధులు కూడా నిర్మాణాత్మకంగా వ్యవహరించాలి...తప్పుడు వార్తలు ప్రచారం చేయడం సమంజసం కాదు. పెద్ద ఎత్తున నీటి ట్యాంకులు తెప్పించి పరిసరాలు శుభ్రం చేస్తాం. మరో కంట్రోల్ రూమ్ కూడా ఏర్పాటు చేస్తాం. ఐదేళ్లు వ్యవస్థలన్నీ నిర్వీర్యం అయ్యాయి...అధికారులు పని చేయడం మానేశారు. ఇప్పటికే విధుల్లో నిర్లక్ష్యం వహించిన కొందరు అధికారులకు షోకాజ్ నోటీసులు కూడా పంపించాం. ఇప్పటికే జక్కంపూడిలో ఓ అధికారిని సస్పెండ్ చేశాం. సరిగా పని చేయకపోతే ఎవరినీ ఉపేక్షించం. మంత్రులు కూడా సరిగ్గా పనిచేయకపోయినా చర్యలు తీసుకుంటాం. మన కుటుంబ సభ్యులు ఒకరు చనిపోతే మనం ఎలా బాధపడతామో అధికారులు కూడా ప్రజల బాధల పట్ల అదే విధంగా ఆలోచించాలి. ఎన్నో ఘటనలు చూశాను...అందుకే నాకు బాధ కలిగింది. వర్షం పడి ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే గుడ్లవల్లేరు కాలేజీలో సమస్య అంటూ మాట్లాడుతున్నారు. సిగ్గుంటే ఇలా మాట్లాడతారా.?తీ రాజకీయ ముసుగులో నేరస్తులుగా ఉండేవారు మా అటెన్షన్ డైవర్ట్ చేసి ప్రజల్ని ఇబ్బందులకు గురి చేయాలని చూస్తున్నారు.

ప్రకాశం బ్యారేజీకి కొట్టుకొచ్చిన బోట్లపైనా విచారణ చేస్తాం. బోట్లు తగిలిన చోట్ల పిల్లర్ దెబ్బతింది. ఫుడ్ పాయిజన్ చేస్తున్నారు. బాబాయ్ ని చంపి నారాసుర రక్త చరిత్ర అని నాపై వార్తలు రాసిన వాళ్లపై ఇలాంటి అనుమానులు ఎందుకు రావు.? తప్పులు జరక్కుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉంది..దుర్మార్గుల నుండి ప్రజల్ని కాపాడుకుని మనం ముందుకెళ్లాలి. ఏస్థాయిలో తప్పు జరిగినా ఉపేక్షించను. నిన్న, మొన్న కొందరు అధికారులు సరిగా పని చేయలేదు. ప్రజలు కట్టే పన్నుల నుండి జీతాలు తీసుకుంటున్నారని గుర్తుంచుకోవాలి. సమాజానికి తప్పుడు సంకేతాలు ఇచ్చి పరువు పోగొట్టుకోవద్దు. సమాజ హితం కోసం ప్రతి ఒక్కరూ పని చేయాలని కోరుతున్నా.

### 5 నిమిషాలు షో చేసి వెళ్లారు

నిన్న ఐదు నిమిషాలు జగన్ వచ్చి షో చేశారు. కనీసం ఒక్కరికైనా ఒక పొట్లం ఆహారమైనా అందించారా.? ఒక్కరినైనా రక్షించారా..కనీసం పలకరించారా.? వికృత చేష్టలకు పాల్పడుతున్నారు. అంతర్జాతీయ డ్రగ్ మాఫియా డాన్ ఎస్కో బార్ కూడా జగన్ లాగే వ్యవహరించేవారు. వీఆర్ లో పెడితే పని చేయరా...జీతం తీసుకోవడం లేదా.? ప్రజలు ఉంటేనే మనం ఉంటాం. ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే కొందరు మీనవేషాలు లెక్కిస్తున్నారు. నేను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి, బాధితులకు సాయం అందించాలని ఆదేశించినా క్షేత్ర స్థాయిలో కొందరు అధికారులు పని చేయడం లేదని బాధితులు చెప్తున్నారు. హుద్ హుద్ సమయంలో చేసిన సేవలను నాడు ప్రధాని చూసి అభినందించారు. ఈ వరదలతో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు ఇక్కడే ఉండి పని చేస్తున్నాం. మూడు రోజులు బిడ్డకు పాలు అందకపోతే ఏ తల్లిదండ్రులైనా బాధపడతారు..అందుకే మానవతా దృక్పందంతో పని చేయాలని చెప్తున్నా. రేపటిలోగా సరిగా పని చేయని అధికారులు తీరు మార్చుకోకపోతే ఇక ఆ తర్వాత మీరే చూస్తారు' అని సీఎం హెచ్చరించారు.

# జెత్వానీని కట్టడి చేసేందుకు
# జగన్, జిందాల్ ప్లాన్

-మొదటిపేజీ తరువాయి

మంగళవారం నాడు మీడియాతో మాట్లాడిన షర్మిల.. ముంబై నటి కాదంబరి జైత్వాల్‌ను కట్టడి చేయడానికి, ఆమెను అడ్డుకోవడానికి ఎన్నో ప్లాన్స్ వేశారని విమర్శించారు. జగన్ కు తెలియకుండానే ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు వ్యవహరిస్తారా? అని షర్మిల ప్రశ్నించారు. ఇద్దరు కుమార్తెలు ఉన్న జగన్... జెత్వానీకి జరుగుతున్న అన్యాయంపై ఎందుకు ఆలోచించలేదని ప్రశ్నించారు.

సజ్జన్ జిందాల్ తో ఉన్న సాన్నిహిత్యాన్ని జగన్ గొప్పగా చెప్పుకున్నారని గుర్తు చేశారు. జిందాల్ కు కోట్ల రూపాయల విలువైన ఆస్తులను జగన్ ఎందుకు కట్టబెట్టారో చెప్పాలని డిమాండ్ చేశారు. జెత్వానీకి అండగా ఉండి, ఆమె కోసం పోరాడేందుకు తాను సిద్ధమని చెప్పారు.

కడప స్టీల్ ప్లాంట్ పై కేంద్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదని షర్మిల విమర్శించారు. గత ఏడాది సీఎం హోదాలో స్టీల్ ప్లాంట్ కు జగన్ శంకుస్థాపన చేసినా... ఆ తర్వాత దాన్ని పట్టించుకోలేదని దుయ్యబట్టారు.

కాదంబారి జైత్వాల్ ఒక మహిళా డాక్టర్ అని.. ఆమెను మానసికంగా వేధించారని విమర్శించారు. యాక్టింగ్ ఫీల్డ్‌లోకి వచ్చి ఎదగాలని భావించిన మహిళను మానసికంగా వేధించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జైత్వాల్ సామాన్యురాలైతే రూ. 100 కోట్లు ఇచ్చి నొక్కిపెట్టేసేవారన్నారు. జైత్వాల్‌కి అండగా పోరాటం చేయడానికి తాము సిద్ధం అని షర్మిల ప్రకటించారు. ఉన్నతమైన కుటుంబం నుంచి వచ్చిన మహిళను ఇక్కడికి తీసుకొచ్చి అరెస్ట్ చెయ్యడం దుర్మార్గం అఅని గత ప్రభుత్వం తీరును తూర్పారబట్టారు. నాటి సీఎం జగన్‌కు



తెలియకుండానే ఐఏఎస్, ఐపిఎస్‌లు ఇలా వ్యవహారిస్తారా? అని షర్మిల ప్రశ్నించారు. ఇద్దరు కుమార్తెలున్న జగన్.. కాదంబరికి జరిగిన అన్యాయంపై ఎందకు స్పందించలేదని నిలదీశారు.

జగన్.. సజ్జన్ జిందాల్ వారి మధ్య ఉన్న సాన్నిహిత్యాన్ని గొప్పుగా చెప్పుకున్నారని గుర్తు చేసిన షర్మిల.. జిందాల్‌కు ఎందుకు కోట్ల రూపాయల ఆస్తిని కట్టబెట్టారో జగన్ సమాధానం చెప్పాలన్నారు. జగన్, బాబు ఇద్దరూ బీజేపీకి ఊడిగం చేస్తున్నారని విమర్శించారు. ఇంత బానిసలుగా ఎందుకు తయారయ్యారో బాబు, జగన్ సమాధానం చెప్పాలన్నారు. కడప ఉక్కు పరిశ్రమను ఆదిలోనే తుంచివేశారని షర్మిల విమర్శించారు. కడప స్టీల్ ప్లాంట్ సాధించేందుకు ఉద్యమిస్తామన్నారు. అవసరమైన ప్రాణ త్యాగాలకు సైతం సిద్ధం అని షర్మిల ప్రకటించారు. కడప ఉక్కు పరిశ్రమకు వైఎస్ రాజశేఖర్ రెడ్డి కట్టుబడి ఉన్న నేత అని చెప్పారు. ఇదే సమయంలో గుడ్ల వల్లేరు కాలేజీ ఘటనపై వైఎస్ షర్మిల స్పందించారు. అది ఒక ఫేక్ న్యూస్ అని అన్నారు. 300 వీడియోల్లో ఒక్కటి కూడా ఎందుకు బయటపడలేదని షర్మిల ప్రశ్నించారు. షవర్ లోపల పెట్టి ఉంటే.. వాటర్ పడితే బ్లర్ అవుతుందన్నారు.

## విజయవాడలో విద్యుత్ పునరుద్ధరణ పనుల్లో అపశృతి...

విజయవాడలో వరద ముంపు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనుల్లో అపశృతి చోటు చేసుకుంది. విధినిర్వహణలో ఉన్న కోటేశ్వరరావు అనే విద్యుత్ లైన్ మన్ వరదకు కొట్టుకుపోయి మృతి చెందాడు. దీనిపై రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. లైన్ కోటేశ్వరరావు కుటుంబానికి సానుభూతి తెలిపారు. భార్య మాధవి, కుటుంబ సభ్యులకు ఆయన ఫోన్ చేసి ధైర్యం చెప్పారు. లైన్ మన్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందని స్పష్టం చేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు విజయవాడలో బుడమేరు ఉప్పొంగి అనేక ప్రాంతాలపై వరద పంజా విసిరిన సంగతి తెలిసిందే.

## వరద బాధితులకు రూ.1 కోటి సాయం ప్రకటించిన జగన్...

-మొదటిపేజీ తరువాయి

చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. నిన్న విజయవాడలో వరద బాధితులు పడుతున్న కష్టాలను స్వయంగా చూశానని, వారిని ఆదుకోవడంలో ప్రభుత్వం దారుణంగా విఫలమైందని విమర్శించారు. కూటమి ప్రభుత్వ తప్పిదం వల్లే వరదలు వచ్చాయని, కానీ నిందను తమపై వేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.

## విజయవాడలో వరద ఉద్ధృతి తగ్గుతోంది

-మొదటిపేజీ తరువాయి

విజయవాడలో కాలువల్లో పెద్ద ఎత్తున పూడిక పేరుకుపోయిందని, వరద ప్రభావిత ప్రాంతాల్లో రోడ్లపై భారీగా మట్టి, ఇసుక చేరిందని, యుద్ధ ప్రాతిపదికపై ఆ మట్టి, ఇసుక తొలగిస్తామని వెల్లడించారు. నీరు తగ్గాక, రోడ్లపై మురుగు లేకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రేపటి నుంచే ఈ కార్యాచరణ మొదలవుతుందని చెప్పారు. పారిశుద్ధ్య పనులకు సంబంధించి ఒక్కో డివిజన్ ను ఒక్కో మున్సిపల్ కమిషనర్ కు అప్పగించామని, ఒక్కో సచివాలయానికి ఒక్కో ప్రత్యేక అధికారి ఉంటారని వివరించారు. ముంపు ప్రాంతాల్లో పారిశుద్ధ్యం కోసం 10 వేల మంది కార్మికులు కావాలని నారాయణ పేర్కొన్నారు. వరద నీరు తగ్గాక అగ్నిమాపక శాఖ ట్యాంకర్లతో రోడ్లు శుభ్రం చేస్తామని చెప్పారు. అంటు వ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్, ఫాగింగ్ పనులు చేపడతామని... వైద్య శాఖతో కలిసి మెడికల్ క్యాంపులు నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తామని వెల్లడించారు.

## వరద బాధితుల కోటి విరాళం అందించిన టీడీపీ ఎంపీ

ఏపీలో ప్రకృతి ప్రకోపం


భారీ వర్షాలు, వరదలతో అతలాకుతలం

సీఎం చంద్రబాబుకు కోటి రూపాయల చెక్ అందించిన వేమిరెడ్డి దంపతులు



ఏపీలో వరద బీభత్సం పట్ల టీడీపీ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి చలించిపోయారు. ఈ క్రమంలో ఆయన వరద బాధితులకు సాయం చేసేందుకు పెద్ద మనసుతో ముందుకు వచ్చారు. రూ.1 కోటి విరాళం ప్రకటించారు. ఈ మేరకు తన అర్ధాంగి వేమిరెడ్డి ప్రశాంతితో కలిసి విజయవాడలో సీఎం చంద్రబాబుకు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి దంపతులను చంద్రబాబు అభినందించారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కూడా పాల్గొన్నారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఇటీవల ఎన్నికల్లో నెల్లూరు లోక్ సభ స్థానం నుంచి టీడీపీ అభ్యర్థిగా ఘనవిజయం సాధించగా... ఆయన భార్య ప్రశాంతి రెడ్డి నెల్లూరు జిల్లా కోవూరు అసెంబ్లీ స్థానం నుంచి టీడీపీ అభ్యర్థిగా గెలుపొందారు.

## గాలి జనార్ధన్ రెడ్డికి ఏపీ ప్రభుత్వం షాక్



**అమరావతి:** ఏపీ సరిహద్దులో గాలి జనార్ధనరెడ్డి కంపెనీకి మైనింగ్ అనుమతి ఇవ్వడానికి తమకు అభ్యంతరం లేదంటూ జగన్ ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. అయితే జగన్ ప్రభుత్వ ని ం ్ణ య ్ వా ని ౨ సమీక్షించాలనుకుంటున్నామని నేడు (మంగళవారం) సుప్రీంకోర్టుకు ఏపీ ప్రభుత్వం తెలిపింది. అమికస్ క్యూరీ నివేదికను కూడా అధ్యయనం చేసి మరో అఫిడవిట్ దాఖలు చేస్తామని పేర్కొంది. ఈ అభ్యర్థనపై తదుపరి విచారణను కోర్టు నాలుగు వారాలకు వాయిదా వేసింది.ఓబుళాపురం మైనింగ్ వ్యవహారంపై సుప్రీంకోర్టులో నేడు విచారణ జరిగింది. ఓబుళాపురం మైనింగ్ కంపెనీ తవ్వకాల్లో రాష్ట్ర సరిహద్దులు చేరిగిపోవడంతో గతంలో చేపట్టిన తవ్వకాలను రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేసింది. దీంతో రెండు రాష్ట్రాల మధ్య సరిహద్దులు గుర్తిస్తూ 2018లో సర్వే ఆఫ్ ఇండియా నివేదికలు సమర్పించింది. సర్వే ఆఫ్ ఇండియా దాఖలు చేసిన నివేదికపై అధ్యయనానికి నియమించిన అమికస్ క్యూరీ మరో నివేదికను సమర్పించింది. అయితే అమికస్ క్యూరీ నివేదికపై అధ్యయనం చేయాల్సి ఉందని ఏపీ ప్రభుత్వం తరపు న్యాయవాది సిద్దార్థ లూత్రా న్యాయస్థానికి తెలిపారు. తమకు కూడా కొంత సమయం కావాలని కేంద్ర ప్రభుత్వం తరపు న్యాయవాదులు కోరారు. ఇక 2009 నుంచి తమకు కేటాయించిన ప్రాంతంలో మైనింగ్ జరపడం లేదని, సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా నడుచుకుంటున్నట్లు గాలి జనార్ధన్ రెడ్డి మైనింగ్ కంపెనీల తరపు న్యాయవాదులు చెప్పారు. సర్వే ఆఫ్ ఇండియా నివేదికకు అనుగుణంగా గాలి జనార్ధనరెడ్డి కంపెనీకి మైనింగ్‌కి ఇవ్వడానికి తమకు అభ్యంతరం లేదని గతంలో జగన్ ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేసిందని మైనింగ్ కంపెనీల న్యాయవాదులు తెలిపారు. అందరి వాదనలు పరిగణనలోకి తీసుకున్న అనంతరం కేసు విచారణ నాలుగు వారాల పాటు జస్టిస్ హృషీకేశ్ రాయ్, జస్టిస్ ఎస్వీఎన్ భట్టి నేతృత్వంలోని ధర్మాసనం వాయిదా వేసింది. అమికస్ క్యూరీ నివేదికపై కౌంటర్ దాఖలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ధర్మాసనం ఆదేశించింది.

## ఫేక్ ప్రచారాలను మానుకోవాలి




వైసీపీ అధినేత జగన్ పై ఏపీ టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు విమర్శలు గుప్పించారు. గత ఐదేళ్లుగా బుడమేరును గాలికొదిలేసిన జగన్... ఇప్పుడు కూటమి ప్రభుత్వంపై బురద చల్లేందుకు వస్తున్నారని ఆయన మండిపడ్డారు. సీఎంగా ఉన్న ఐదేళ్లలో సాయంత్రం 5 గంటల తర్వాత జగన్ ఏనాడూ బయటకు రాలేదని చెప్పారు. చంద్రబాబు ఇంటి కోసం బుడమేరు నీటిని డైవర్ట్ చేశారని జగన్ చెప్పడం ఆయన తెలివితక్కువతనానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ఫేక్ ప్రచారాలను జగన్ మానుకోవాలని... ఆయన చేసే విమర్శలు నిర్మాణాత్మకంగా ఉండాలని చెప్పారు. వరద బాధితుల కోసం యుద్ధప్రాతిపదిక సహాయ సహకారాలను అందించడం చంద్రబాబుకే సాధ్యమయిందని పల్లా శ్రీనివాస్ అన్నారు. హెలికాప్టర్లు, డ్రోన్లు, బోట్లతో సహాయక చర్యలను చేపట్టారని కొనియాడారు. ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు రాజకీయ నాయకులు ప్రజాహితం కోరుకోవాలని సూచించారు.

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం




# జిల్లా ఎస్పీని కలిసిన మార్కాపురం సబ్ కలెక్టర్

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం మున్సిపాల్టీ, సెప్టెంబర్ 3)**

మార్కాపురం సబ్ కలెక్టర్ బి సహధిత్ వెంకట త్రివినాగ్ మంగళవారం ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్‌ని జిల్లా పోలీస్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన ఎస్పీకి పూల మొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలు అంశాలపై వారు చర్చించారు.

# వర్షాభావ పరిస్థితిని ఎదుర్కొనేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలి

**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, సెప్టెంబర్ 3)**





ముంపు లంక గ్రామాలపై రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. గడిచిన 48 గంటలుగా జిల్లా అధికారులు రేయింబవళ్లు పని చేసినట్లు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. మరో 48 గంటల పాటు ఇదే ఉత్సాహాన్ని కొనసాగించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అధికారుల అప్రమత్త కారణంగా విపత్కర పరిస్థితుల నుంచి బయటపడినట్లు చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పినట్లు ప్రాణ నష్టం లేకుండా చూడడంలో బాపట్ల జిల్లా అధికారులు సక్సెస్ అయినట్లు వివరించారు. గతంలో ఎన్నడూ చూడని విధంగా కృష్ణ నదికి వరద వచ్చిందన్నారు. సుమారు 11 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలినట్లు పేర్కొన్నారు. మంగళవారం నాటికి వరద నీరు తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని తెలిపారు. రానున్న రెండు రోజుల్లో మరో వర్ష సూచన ఉన్నట్లు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. వర్షాభావ పరిస్థితిని ఎదుర్కొనేందుకు కూడా అధికారులు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలకు నీరు చేరకుండా ఆపేందుకు ఇసుక సంచులను కల్వర్టుల దగ్గర ఉపయోగించుకోవాలని సూచించారు. జాతీయ రహదారిపై కొన్ని చోట్ల నెర్రెలు బారి గుంతలు పడినట్లు చెప్పారు. సంబంధిత అధికారులు వెంటనే వాటిని పూడ్చాలని ఆదేశించారు.


### ఇతర అధికారులు సాయం తీసుకోండి

బాపట్ల అధికారులు ఇతర ప్రాంతాల అధికారుల సాయం తీసుకోవాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ సూచించారు. వర్షపాతం పర్చురూ, అద్దంకి ప్రాంతాల్లో తక్కువగా నమోదు అయ్యిందని, ఆ ప్రాంతాల్లోని అధికారుల సేవలను కూడా అవసరం మేరకు తీసుకోవాలని సూచించారు. పునరావాస కేంద్రాల్లో ఉన్న బాధితులకు మూడు పూటలా ఆహారం పదార్థాలు, నీరు అందించేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఏ ఒక్కరూ కూడా ఆకలితో ఉండకూడదని మంత్రి గొట్టిపాటి ఆదేశించారు. బాధితులకు అందిస్తున్న వైద్యసాయం పై కూడా ఆరా తీశారు. వరదలు తగ్గిన తరువాత అంటువ్యాధులు విజృంభించకుండా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. (తరువాయి 4లో...)

# వరద బాధితుల సహాయార్థం వేమిరెడ్డి దంపతుల భూరి విరాళం

### వరద బాధితులను ఆదుకునేందుకు రూ.కోటి విరాళం అందజేత

### విజయవాడలో సీఎం చంద్రబాబుకి చెక్కు అందించిన వేమిరెడ్డి దంపతులు



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 3)**

నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు భూరి విరాళం అందించారు. వరదలతో తీవ్రంగా నష్టపోయిన వారికి సహాయ, సహకారాలు అందించేందుకు, వారిని ఆదుకునేందుకు కోటి రూపాయలను విరాళం అందించారు. ఈ మేరకు మంగళవారం విజయవాడలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కలిసి కోటి రూపాయల చెక్కును అందించారు. ఇటీవల వచ్చిన వరదలతో విజయవాడ తీవ్రంగా నష్టపోయింది. వేలాదిమంది ప్రజలు తిండీ, నీరు లేక అల్లాడిపోయారు. ఇప్పటికీ పలు కాలనీలు జల దిగ్బంధంలో ఉండిపోయాయి. సీఎం చంద్రబాబు ఇప్పటికే దగ్గరుండి సహాయక చర్యలు పర్యవేక్షిస్తున్నారు. అన్నార్తులు ఆకలితో అలమటిస్తున్నారు. ఈ నేపథ్యంలో వరదలతో తీవ్రంగా ఇబ్బందులు పడ్డ ప్రజల సహాయార్థం, వారి బాగోగుల కోసం ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు కోటి రూపాయలను విరాళంగా అందించి మానవత్వం చాటుకున్నారు. విపత్తు నుంచి ప్రజలు త్వరగా బయటపడాలని ఆయన ఆకాంక్షించారు. రూ. కోటి రూపాయలు అందించిన వేమిరెడ్డి దంపతులను సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు, నెల్లూరు డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడలో లక్ష మందికి ఆహార ప్యాకెట్లు



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, సెప్టెంబర్ 3)**

ప్రకాశం జిల్లా నుంచి విజయవాడకు మంగళవారం సుమారు ఒక లక్షా 20 వేల ఆహార ప్యాకెట్లు దాతల సహకారంతో పంపించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టడం జరిగింది. అందులో భాగంగానే ఏ1 కన్వెన్షన్ సెంటర్, బచ్చల బాలయ్య కళ్యాణ మండపంలో ఆహార పాకెట్స్ ను సిద్ధం చేస్తున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా (తరువాయి 4లో...)



# చిట్టచివరి బాధితుడికి కూడా ప్రభుత్వ సాయం అందిస్తాం

### ఎమ్మెల్యే దామచర్ల

### క్షేత్రస్థాయిలో యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తూ బాధితులకు సాయం అందేలా చర్యలు

**(షణ్ముఖ వెలుగు, మంగళగిరి, సెప్టెంబర్ 3)**

వరద ముంపుతో వరదల్లో చిక్కుకున్న విజయవాడ నగరంలో చిట్టచివరి బాధితుడికి కూడా ప్రభుత్వ సాయం అందిస్తామని, అదే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు మంగళవారం విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో భవానిపురం, హౌసింగ్ బోర్డు కాలనీలలో క్షేత్రస్థాయిలో విజయవాడలో వరద పరిస్థితిని ఎమ్మెల్యే జనార్ధన్ పర్యవేక్షించారు. స్థానిక 42, 40వ డివిజన్లు ఇన్‌ఛార్జిగా దామచర్ల జనార్ధన్ రావుని సీఎం చంద్రబాబు నియమించారు. ఈ మేరకు విజయవాడ 42, 40 డివిజన్‌లోని విస్తృతంగా పర్యటించి సహాయక చర్యలను పర్యవేక్షించారు దామచర్ల. ఒంగోలు నుంచి తీసుకోవచ్చిన 30వేల పులిహోర బాక్స్ లు, 20 వేల వాటర్ బాటిల్స్, 15 వేల బిస్కెట్ పాకెట్స్‌ను బాధితులకు అందజేయడం జరిగింది. వరద నీటిలో చిక్కుకున్న కుటుంబాలకు ఆహార పొట్లాలు స్వయంగా అందేలా సమన్వయం చేస్తున్నారు. వరద బాధితులకు ఆహారం, తాగునీటి ప్యాకెట్లు అందుతున్న తీరుపై స్వయంగా పర్యవేక్షించారు. వరద బాధితుల ఇళ్ల వద్దకు వెళ్లి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ రానున్న 24 గంటల్లో విజయవాడలో ముంపులో ఉన్న ప్రతిఒక్కరికీ ఆహారం, నీళ్లు, పాలు, ఔషధాలతో పాటు ఇతర సౌకర్యాలు ఎక్కడా లోటు లేకుండా కల్పిస్తామన్నారు. డివిజన్ల వారీగా పడవలు, ట్రాక్టర్ల ద్వారా బాధితులకు ఆహారం, మంచినీరు, పాలు, ఔషధాలు సరఫరా చేస్తున్నామన్నారు. ఎవరైనా అనారోగ్యంతో బాధ పడుతుంటే వారి కోసం ప్రత్యేకంగా బోటు ఏర్పాటు చేసి (తరువాయి 4లో...)






# చిట్టచివరి బాధితుడికి కూడా ప్రభుత్వ సాయం అందిస్తాం



ఆస్పత్రికి తరలిస్తున్నామని చెప్పారు. ఆ విధంగా 24 గంటల్లోపు విజయవాడలో సాధారణ స్థితి నెలకొనే వరకు అధికార యంత్రాంగం మొత్తం బాధితుల పక్షాన, కష్టాల్లో ఉన్న ప్రజలను ఆదుకోవడమే లక్ష్యంగా చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, స్థానిక టీడీపీ ఇంచార్జి బేగ్, భవానీపురం మాజీ కార్పొరేటర్ యెదుపాటి రామయ్య, టీవీ శ్రీరామ్ మూర్తి, కొఠారి నాగేశ్వరావు, కామేపల్లి శ్రీనివాసరావు, ఎద్దు శశికాంత్ భూషణ్, బండారు మదన్, మేడికొండ మోహన్, బోను దుర్గ ,తదితరులు పాల్గొన్నారు.



# వర్షాభావ పరిస్థితిని ఎదుర్కొనేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలి

**రంగంలోకి వెయ్యి మంది విద్యుత్ సిబ్బంది**

ఈపీడీసీఎస్, ఎస్పీడీసీఎల్ నుంచి వివిధ హోదాల్లో ఉన్న సుమారు వెయ్యి మంది విద్యుత్ సిబ్బందిని రంగంలోకి దింపినట్లు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. వరద ప్రభావం తగ్గిన నాటి నుంచి కరెంట్ సమస్యలు ఎదుర్కొంటున్న ప్రాంతాల్లో వీరిని బృందాలుగా మోహరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. డిస్కంలకు సంబంధించిన సీఎండీలు కూడా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ఎప్పటికప్పుడు పరిస్థితిని చక్కదిద్దుతున్నట్లు వివరించారు. పునరావాస కేంద్రాల్లో జెనరేటర్ ద్వారా విద్యుత్ అందిస్తున్నట్లు అధికారులు మంత్రికి తెలిపారు. 750 లైట్లతో పాటు సెల్ ఫోన్ పాయింట్లు కూడా అమర్చినట్లు వివరించారు. విద్యుత్ సరఫరా లేని ప్రాంతాల్లో సోలార్ లాంతర్లు వినియోగించుకోవాలని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సూచించారు. దీనిపై ఇప్పటికే సోలార్ కార్పోరేషన్ తో మాట్లాడామన్నారు. జిల్లాకు సుమారు వెయ్యి సోలార్ లాంపులు కేటాయించాలని కోరినట్లు మంత్రి గుర్తు చేశారు. ఈ సమీక్ష సమావేశంలో రాష్ట మంత్రి అనగాని సత్యప్రసాద్, జిల్లా కలెక్టర్



జె.వెంకట మురళి, యంపి తెన్నేటి కృష్ణా ప్రసాద్, జిల్లా ఎస్పీ తుషార్ డూడి, వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనందబాబు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# విజయవాడలో లక్ష మందికి ఆహార ప్యాకెట్లు



మంగళవారం ఉదయం పరిశీలించి, అధికారులకు సూచనలు చేశారు. తొలుత జిల్లా కలెక్టర్ ఏ 1 కన్వెన్షన్ సెంటర్‌ను సందర్శించి విజయవాడకు పంపుటకు సిద్ధం చేస్తున్న ఆహార పాకెట్స్‌ను పరిశీలించి ఆహారంను స్వయంగా తిని చూశారు. సకాలంలో వరద బాధితులకు ఆహార పాకెట్స్ అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. విజయవాడకు తరలించే ఆహారాన్ని నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా అధికారులు



దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ రైల్వే స్టేషన్ రోడ్డులో గల బచ్చుల బాలయ్య కళ్యాణ మండపంను సందర్శించి విజయవాడకు పంపుటకు సిద్ధం చేస్తున్న ఆహార పాకెట్స్‌ను పరిశీలించి ఆహారంను తిని చూశారు. కలెక్టర్ వెంట ఆర్డిఓ సుబ్బారెడ్డి, డిఆర్డిఏ పిడి వసుంధర, డిటీసీ సుశీల, చదలవాడ పశు ఉత్పత్తి క్షేత్రం డిడి రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీలో చేరిన ఎంపీటీసీ దేవసేనమ్మ





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 3)

నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని కొత్తవెల్లంటి, పాతవెల్లంటి గ్రామ ఎంపీటీసీ దేవసేనమ్మ వైసీపీకి రాజీనామా చేసి మంగళవారం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులకు పూర్వ వైభవం. అభివృద్ధి కార్యక్రమాల్లో అన్ని రకాలుగా వారిని భాస్వాములను చేస్తామని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. గత వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో స్థానిక ప్రజా ప్రతినిధులకు సరైన గౌరవం లేదు. స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులకు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హయాంలో అన్ని రకాలుగా గౌరవం ఉంటుంది. కార్యక్రమంలో బెలూమ్ శ్రీనివాసులు రెడ్డి, జనపాల వెంకట రమణా రెడ్డి, కుండా మురళి రెడ్డి, కైపు ఆదిత్య రెడ్డి, చెవిరెడ్డి పరందామి రెడ్డి, మారం శ్రీనివాసులు రెడ్డి, కోట జనార్ధన్ రెడ్డి, కుండా సురేష్ రెడ్డి, ఆమవరపు వెంకటేశ్వర్లు, కట్టా ధర్మయ్య, చిరంజీవి, మారం కృష్ణా రెడ్డి, కొప్పాల వెంకటక సుబ్బయ్య, పవన్, రాపూరు రత్నయ్య, సి.హెచ్. కిష్టయ్య, గొలగమూడి పెంచలయ్య, తురిమెర్ల రామారావు, కైపు నారప రెడ్డి, కైపు రాఘవరెడ్డి,అశోక్ రెడ్డి, ధనరాశి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ రవీంద్రబాబు జన్మదిన వేడుకలు

**పలు సేవా కార్యక్రమాలు, అన్నదానం**






**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 3)**

లక్ష్మీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత న్యూరోసర్జన్ డాక్టర్ రవీంద్ర బాబు అబ్బూరి పుట్టినరోజు సందర్భంగా ఒంగోలు సంతపేటలోని శివం శరణాలయంలోని వృద్ధుల మధ్య కేక్ కట్ చేసి జన్మదినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సినీ నటులు బీసీ సమైక్య సమితి రాష్ట్ర అధ్యక్షులు దన్నారపు మస్తాన్‌రావు మాట్లాడుతూ పుట్టిన రోజున ఆడంబరాలకు పోకుండా ఇలా సమాజ సేవ చేయడం ఆదర్శనీయం అన్నారు. ఆకలిగొన్నవారికి పట్టెడన్నం పెట్టి వారి కళ్ళల్లో ఆనందం చూడటం ఎనలేని సంతోషాన్ని ఇస్తుందన్నారు. ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మారెళ్ళ సుబ్బారావు ఆధ్వర్యంలో ఇటీవల కురిసిన వర్షాలకు ఇబ్బంది పడుతున్న శివారు ప్రాంతంలోని పేదలకు అన్నదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర పశుసంవర్ధశాఖమాజీ డిప్యూటీ డైరెక్టర్ ఒంగోలు మురళీకృష్ణ మాట్లాడుతూ డాక్టర్ రవీంద్రబాబు పేదలకు అన్నదానం చేయటం అనేది హర్షించదగ్గ విషయమన్నారు. ఆయన ఒంగోలు నగరంలో లక్ష్మి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ స్థాపించి సామాన్యులకు అందుబాటులో వైద్య సేవలు అందిస్తున్నారని ఈ 40వ పుట్టినరోజును పేదల సమక్షంలో జరుపుకొని పేదలకు అన్నదానం చేసిన ఆయనకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సేవ కార్యక్రమంలో లక్ష్మీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజర్ మాదాల రాజా, మోటుపల్లి వెంకటేశ్వర్లు( చౌదరి), మల్లవరపు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# కంభాలపాడులో పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా వనమహోత్సవం









**(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 3)**

మండలంలోని కంభాలపాడు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి ఇమ్మడి కాశీనాథ్ పుట్టినరోజును పురస్కరించుకొని జనసేనపార్టీ యువ నాయకుడు గురిశెట్టి భార్గవ నాయుడు ఆధ్వర్యంలో అభిమానులు భారీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి, పూజలు నిర్వహించి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా బిజెపి అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి, మండల జనసేన పార్టీ నాయకుడు మద్దుల శ్రీనివాసులు, తెలుగుదేశం పార్టీ నాయకుడు డాక్టర్ బెల్లంకొండ శ్రీనివాసరావు, బిట్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ నారపు శెట్టి నాయుడు పాల్గొని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వికసిత ఆంధ్రప్రదేశ్‌కు చేస్తున్న కృషిని వివరించారు. తదనంతరం తెలుగుదేశం పార్టీ నాయకుడు కల్లూరి రవికుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మార్కాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ పాల్గొని మొక్కలు నాటి, స్థానికులకు మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇమ్మడి కాశీనాథ్ మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రీన్ ఆంధ్ర - క్లీన్ ఆంధ్ర నిర్వహించమని పిలుపు ఇచ్చారన్నారు. ఆ పిలుపుని అనుసరించి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పరిరక్షించి పర్యావరణాన్ని కాడాలన్నారు. ఈ సందర్భంగా కాశీనాథ్ స్వయంగా మొక్కలు నాటి స్థానికులకు మొక్కలు పంపిణీ చేశారు. గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకుడు కల్లూరి రవికుమార్ రెడ్డి నివాసంలో రవికుమార్ కల్లూరి లక్ష్మీ కుమారి దంపతులు వారి నివాసంలో ఈ కాశీనాథ్‌కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి, ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి, జవ్వాజీ నరసింహారావు (శైలు), చాతరాసి పాపయ్య, కల్లూరి విజయభాస్కర్ రెడ్డి, గురవయ్య స్థానిక తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనంనకు భద్రతా పరంగా పటిష్ట చర్యలు

**నెల్లూరు జిల్లా ఎస్పీ జి కృష్ణకాంత్**





**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 3)**


ఇరుకళల పరమేశ్వరి దేవస్థానం వద్ద గణేష్ ఘాట్ నిమజ్జన ప్రదేశం వద్ద ఏర్పాట్లను జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ పరిశీలించారు. గత సంవత్సరం నిమజ్జనం జరిగిన సమయంలో పరిస్థితులు, లోటుపాట్లపై అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. నిమజ్జనం ప్రక్రియ ప్రశాంతంగా ముగిసేందుకు ఉత్సవ కమిటీల నిర్వాహకులు, శాంతి కమిటీలు సంయుక్తంగా పోలీసు వారి నియమ, నిబంధనలు తప్పక పాటించాలని, నిర్దేశిత ప్రదేశాలు, సమయాల్లోనే నిమజ్జనాలు పూర్తి చేయాలని సూచించారు. ట్రాఫిక్ అంతరాయాలు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాము. ట్రాఫిక్ డైవర్షన్ పై సమీక్షించి, వెల్లడిస్తామన్నారు. వినాయక ప్రతిమల ఊరేగింపు మొదలు, నిమజ్జనం పూర్తీ అయ్యే వరకు అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా తగిన ముందస్తు చర్యలు చేపడతామన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు టౌన్ డీఎస్పీ, చిన్నబజార్ సీఐ, నార్త్, సౌత్ ట్రాఫిక్ సీఐలు, ఎస్బీ సీఐలు, కమిటీ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్

## డీపీవో సిబ్బంది విధులను సక్రమంగా, సమర్థవంతంగా నిర్వర్తించాలి











(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 3)

జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ జిల్లా పోలీస్ కార్యాలయంలో వివిధ విభాగాలయిన డిస్ట్రిక్ట్ స్పెషల్ బ్రాంచ్, డి.సి.ఆర్బీ, డిటిఆర్బీ, పరిపాలన విభాగంలోని ఏ, బి, పి సెక్షన్లు, అడిషనల్ ఎస్పీల కార్యాలయాలు, డిపిఓ స్టోర్, మెసేజ్ సిస్టం రూమ్, సర్వీస్ బుక్ రూమ్, ఇన్వార్డ్, అవుట్ వార్డ్, రికార్డు రూంలను పరిశీలించి ఒక్కోక్క విభాగం యొక్క పనితీరును సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. రికార్డ్స్ ను తనిఖీ చేసారు. జిల్లా పోలీస్ కార్యాలయం మరమతులు, నవీనకరణ చర్యలకు అధికారులకు పలు సూచనలు చేసారు. ఆయా విభాగాలలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది, మినిస్టీరియల్ స్టాఫ్ యొక్క విధుల గురించి ఎస్పీ ఆరా తీశారు. డీపీవో సిబ్బంది వారి సెక్షన్ల సమర్థవంతంగా నిర్వహించేందుకు తగిన సూచనలు చేశారు. ఆయా సెక్షన్ల సిబ్బంది పనితీరును సూపరిండెంట్‌లు తరచుగా తనిఖీ చేయాలని, అన్ని ఫైల్స్ పెండింగ్ లేకుండా సకాలంలో పూర్తి చేయాలని, రికార్డ్స్ ను క్రమపద్ధతిలో ఉంచుకోవాలని ఆదేశించారు. ఏసీఆర్బీ, ఎన్సీఆర్బీ, హ్యూమన్ రైట్స్, ఎస్సీ/ఎస్టీ, మహిళా కమీషన్, ఇతర కమిషన్ల నుండి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి రిప్లైలు నిర్ణీత సమయంలో పంపించాలని సూచించారు.

సిబ్బంది వారివారి విధులలో అందరూ సమయపాలన పాటించాలని, విధులను సక్రమంగా, సమర్థవంతంగా నిర్వర్తించాలని, కార్యాలయ పరిసరాలు పరిశ్రుభంగా ఉంచుకోవాలని, పార్కింగ్ ప్రదేశంలో విధుల్లో ఉన్న సిబ్బంది యొక్క వాహనాలు మాత్రమే ఉంచాలని ఆదేశించారు. విధుల పట్ల అలసత్వం వహించినా, ఫైల్స్ పెండింగ్లో ఉంచినా శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా ఎస్పీ వెంట అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, డిపిఓ ఏవో యం.సులోచన, డిసిఆర్బి ఇంచార్జి ఇన్స్పెక్టర్ వి. సూర్యనారాయణ, ఆర్ఐలు రమణా రెడ్డి, సీతారామరెడ్డి, ఏ ఏ ఓ ఉష్మాన్ భాషా, డిపిఓ సూపరింటెండెంట్ లు శైలజ, సంధాని భాషా, యాస్మిన్ భాను తదితరులు ఉన్నారు.

# తుఫాను శరణార్థులకు ఆహారం ప్యాకెట్లు పంపిణీ చేసిన కాకొల్లు, దారపనేని



(షణ్ముఖ వెలుగు, పామూరు, సెప్టెంబర్ 3)

విజయవాడ నగరాన్ని అతలాకుచలం చేసిన తుఫాను ప్రభావంతో ఎందరో శరణార్థులు ఆహారానికి నోచుకోని తరుణంలో మధువన్ గ్రూప్ ఆఫ్ హోటల్స్ వారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మూడవ రోజు అయినా మంగళవారం కూడా శరణార్థులకు డిజిపి ద్వారకా తిరుమలరావు, డి పి టి యు దానం, ఆర్టీసీ రమేష్ ఆదేశాలతో భోజనం ప్యాకెట్లు కాకొల్లు నాగేశ్వరరావు, కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా మధువన్ గ్రూప్ ఆఫ్ హోటల్స్ అధినేత కాకొల్లు నాగేశ్వరరావు, దారపనేని చంద్రశేఖర్ మాట్లాడుతూ విజయవాడను ముంచెత్తిన తుఫాను ప్రభావంతో ఎంతోమంది శరణార్థులకు భోజనం ప్యాకెట్లను పంపిణీ చేసే కార్యక్రమం ద్వారా తమ వంతు ఔన్నత్యాన్ని చాటుకున్నామని వారు తెలిపారు. మధువన్ గ్రూప్ ఆఫ్ హోటల్స్ అధినేత కాకొల్లు నాగేశ్వరరావు, కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్ర శేఖర్, చెరుకూరి శీను, డాక్టర్ వీరేంద్ర చౌదరి, యలమంచిలి నాని, దుగ్గినేని వెంకట్ భోజనం ప్యాకెట్ల పంపిణీలో పాల్గొన్నారు.

# మొక్కలు జీవ కోటికి ప్రాణవాయువును అందిస్తాయి

### ఏకేయూవిసి ప్రొఫెసర్ మూర్తి

### మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న రిజిస్ట్రార్ హరిబాబు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 3)

మొక్కలు జీవ కోటికి ప్రాణ వాయువును అందిస్తాయని అందువల్ల చెట్లను పెంచడం ద్వారా ప్రజలకు ఎంతగానో మేలు జరుగుతుందని ఆంధ్ర కేసరి యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి అన్నారు. ఇందుకోసం ప్రతి ఒక్కరూ తప్పకుండా కనీసం ఒక్క మొక్క అయినా నాటవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన హితవు పలికారు. మంగళ వారం ఆంధ్ర కేసరి యూనివర్శిటీ ప్రాంగణంలో యూనివర్శిటీ కళాశాల సమీపంలో ఏ.కే.యూ. ఎన్.ఎస్.ఎస్.కో ఆర్డినేటర్ డాక్టర్ మండే.హర్ష ప్రీతం దేవ్ కుమార్ ఆద్వర్యంలో జరిగిన మొక్కలు నాటే కార్యక్రమానికి ఉప కులపతి ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి, ఏ.కే.యూ.రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి. హరిబాబు, ఏ.కే.యూ. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి రాజ మోహన్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వి.సి.ప్రొఫెసర్ మూర్తి మాట్లాడుతూ మొక్కలు మానవాళికి, జీవకోటికి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ఎంతగానో కాపాడుతాయని, స్వచ్ఛమైన ఆక్సిజన్ అందించడం జరుగు తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఒక బృహత్తర కార్యక్రమం లాగా చేపట్టిందని, ఇదే కార్యక్రమాన్ని ఆంధ్ర కేసరి యూనివర్శిటీలో కూడా నిరాటంకంగా చేపడుతూ ఉన్నామనీ,దీని ద్వారా పర్యావరణ పరిరక్షణ కోసం ఎంతగానో కృషి చేయడం, పర్యావరణ సమతుల్యతను కాపాడటం, కాలుష్య నివారణ, ప్రాణ వాయువును అందించడం, సకాలంలో వర్షాలు కురిపించడం వంటి వాటిలో చెట్లు ప్రస్తుత కాలానికే కాకుండా, భావి తరాలకు కూడా ఎంతగానో ఉపయోగ పడతాయని యూనివర్శిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి. హరిబాబు తెలియజేశారు. యూనివర్శిటీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజ మోహన్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా జీవనోపాధులకు ప్రయోజనాలను ఇస్తున్న మొక్కలను అన్ని ప్రాంతాల్లో నాటడం తోబాటు వాటిని బ్రతికించుకుని భవిష్యత్ తరాలలో జీవకోటికి ఉపయోగ పడే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు. ఎన్.ఎస్.ఎస్.కో ఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ మాట్లాడుతూ పర్యావరణ శాస్త్ర మేధావులు సూచించిన ప్రకారం నేటి ఆధునిక కాలంలో సమాజాన్ని కాలుష్య కోరల నుంచి కాపాడేందుకోసం ప్రతి ఒక్కరూ ఈచ్ వన్ ప్లాంట్ వన్ కార్యక్రమంలో తప్పకుండా భాగస్వాములు కావాలని ఆయన పిలుపు నిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనం,మనం కార్యక్రమంలో భాగంగా ఏ.కే.యూ.నందు మొక్కలు పెంచే కార్యక్రమాన్ని ఒక బృహత్తర కార్యక్రమం లాగా చేపడుతున్నామని డాక్టర్ హర్ష ప్రీతం దేవ్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సి.డి.సి. డీన్ డాక్టర్ జి.సోమశేఖర, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నిర్మలా మణి, ఏ.సి.ఈ డాక్టర్ బి.పద్మజతో బాటు పలువురు బోధన, బోధనేతర సిబ్బంది, ఎన్.ఎస్.ఎస్.వాలంటీర్లు, వావిద్యార్థులు పాల్గొన్నారు.

# అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇవ్వాలి

## నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలి



(షణ్ముఖ వెలుగు, పామూరు, సెప్టెంబర్ 3)

సిపిఐ జాతీయ సమితి పిలుపుమేరకు ఈనెల ఆరో తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం దగ్గర జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి పి.ప్రభాకర్ కోరారు. స్థానిక గుజ్జుల ఎలమందారెడ్డి భవన్ సిపిఐ ఆఫీస్‌లో ధర్నాకు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గత రెండుసార్లు అనేక తప్పుడు వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చి ప్రభుత్వ రంగ సంస్థలు కారు సౌకగా కార్పొరేట్ బహుళ జాతి సంస్థలకు కట్టబెట్టడానికి పూనుకుందని, కార్మిక చట్టాలు, రైతు చట్టాలు వివిధ అనేక ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టిందని దుయ్యబట్టారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం నిత్యవసర వస్తువులు ధరలు తగ్గిస్తానని,ప్రజా పంపిణీ సక్రమంగా అమలు చేస్తానని అనేక అబద్ధపు హామీలు ఇచ్చి అవి నెరవేర్చక పోగా 2014లో గద్దెనెక్కినప్పుడు వంటగ్యాస్ ధర 400 నేడు950 కి చేరింది. నిత్యవసర వస్తువుల ధరల దాదాపు అధిక శాతం పెరిగాయని అన్నారు. కిలో బియ్యం ధర 70 కందిపప్పు 210 నూనె 220 పెరిగాయని పెరిగిన ధరలతో సామాన్య ప్రజలు పేద వర్గాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని, అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలని, పెరిగిన పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని శుక్రవారం ఒంగోలు కలెక్టర్ కార్యాలయం ఎదుట జరుగు ధర్నా లో ప్రజలు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి సుబ్బారావు,మండల కార్యదర్శి ప్రభాకర్, సిపిఐ నాయకులు మోహన్ రావు,ప్రసాదు, వెంకట్ రెడ్డి,ఫ్రాన్సిస్, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు నారాయణ, సుధాకర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్లకు గత ప్రభుత్వం హామీలు ఇచ్చిన జీవోలను వెంటనే అమలు చేయాలి

### సీఐటీయూ డిమాండ్



(షణ్ముఖ వెలుగు, పామూరు, సెప్టెంబర్ 3)

సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశడే సందర్భంగా బొట్లగూడూరు పిహెచ్ సెంటర్లు పనిభారాన్ని తగ్గించాలని.. ప్రభుత్వమే రికార్డులు ఇవ్వాలని సెల్‌యాప్‌లను తగ్గించాలని, లైంగిక వేధింపుల నియంత్రణ కమిటీలు ఏర్పాటు చేయాలని కనీస వేతనం పెంచాలని, చనిపోయిన వారికి ఇన్సూరెన్స్ ప్రమాద బీమా సౌకర్యం కలిగించాలని, చనిపోయిన ఆశ కుటుంబానికి ఉద్యోగం కల్పించాలని... రాజకీయ వేధింపులు ఆపాలని తదితర డిమాండ్ పరిష్కరించాలని డాక్టర్ విజయ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. వైసిపి ప్రభుత్వం ఆశలు పోరాట ఫలితంగా కొన్ని హామీలు ఇచ్చారని, ఆ హామీలను తెలుగు దేశ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని సిఐటియు మండల కార్యదర్శి కొమ్మలపాటి మాల్యాద్రి అన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ అలాభక్ష , ఆశా వర్కర్స్ అంకమ్మ, అరుణ, నారాయణమ్మ , తిరుపతమ్మ, మరియమ్మ, బాలమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# పూడిక తీశారు, తరలించడం మరిచారు..

(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 3)

శివనగర్ కాలనీ వెంకటేశ్వర థియేటర్ కు తూర్పు ఆనుకొని ఉన్న మెయిన్ డ్రెయిన్‌లో ఉన్న పూడికను మున్సిపాలిటీ వారు తీయించి నెల రోజులైంది. కానీ పూడిక వ్యర్థాలను డంపింగ్ యార్డ్‌కు తరలించలేదు. దీనితో చుట్టూ నివాసం ఉన్నవారికి ఇబ్బందికరంగా మారింది. ఇటీవల కురిసిన వర్షాలకు తడిసి వ్యర్థ పదార్థాలు మరలా తిరిగి డ్రైన్ లోకి జారిపోవడం జరుగుతున్నది. తక్షణమే డ్రైన్ నుండి తీసిన పూడిక వ్యర్థాలను బయటకి తరలించాలని, తద్వారా ప్రజలను దుర్గంధము నుండి,మరియు అంటురోగాల బారిన పడకుండా కాపాడాలని సిపిఎం జిల్లా నాయకులు పివి శేషయ్య కోరుతున్నారు.



# నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలి

### 6న కలెక్టర్ ఆఫీసు వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయండి




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 3)**

నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని కోరుతూ ఈ నెల ఆరో తేదీన ఒంగోలులో జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్నారని సిపిఐ ఒంగోలు నగర కార్యదర్శి పివిఆర్ చౌదరి అన్నారు. మంగళవారం ఒంగోలులో సిపిఐ దేశవ్యాప్త ఆందోళన భాగంగా ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చి గెలుపొందిన తర్వాత సామాన్యులను గాలి వదిలేసారు అన్నారు. రోజురోజుకు నిత్యవసర వస్తువులు ధరలు ఆకాశానందుతున్నాయని బియ్యము పప్పులు, చింతపండు వంటి నిత్యవసర వస్తువులతో పాటు కూరగాయల ధరలు కూడా ఆకాశానందుతున్నాయి. పేద సామాన్య,మధ్య తరగతి ప్రజలు ఏవి కొనేటట్టు లేదని తినేటట్లు లేదని ఆందోళన చెందుతున్నారన్నారు. దీనికి గోరుచుట్టు మీద రోకటిపాడు చందంగా పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు విపరీతంగా పెంచారన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ పక్కదారి పట్టిందని, ధరలు స్థిరీకరణకు నిధిని ఏర్పాటు చేయలేదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అక్రమంగా నిల్వ ఉంచిన కార్పొరేట్ బడా గుత్త పెట్టుబడిదారులకు కొమ్ము కాస్తున్నాయని దుయ్యబెట్టారు. కేరళ తరహా నిత్యవసర వస్తువులను సబ్సిడీ రేట్లకు చౌక డిపోల ద్వారా అందించాలని, ఆహార భద్రత చట్టాన్ని కచ్చితంగా అమలు చేయాలని రేషన్ కార్డులను ఈ కేవైసీ ప్రక్రియ సులభతరం చేసి సరైన ఏర్పాటు చేయాలని కోరారు ఒంగోలులో నగరంలో అనేక వీధుల్లో ప్రచార ఆందోళన కార్యక్రమం నిర్వహించారని ప్రధానంగా కొత్త కూరగాయల మార్కెట్ , బాపూజీ మార్కెట్, ట్రంకు రోడ్డు, కర్నూలు రోడు, గాంధీ రోడ్డు, పప్పు బజారు, మండలమిట్ట తదితర ప్రాంతాల్లో కార్యక్రమం నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వరు, శ్రీరామ శ్రీనివాసరావు, భూదురి హరికృష్ణ, పీవీ కృష్ణారావు, ఎస్ డి సలార్ , సుందరం నరసింహారావు, డానియల్ వెంకటేశ్వర్లు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు శ్రీ ప్రతిభ ఆహార పొట్లాల పంపిణీ

### బస్సులలో 2 వేల పులిహోర ప్యాకెట్లు పంపిన యాజమాన్యం



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 3)**

రాష్ట్రంలో భారీ వర్షాలు కారణంగా వరద నీటిలో చిక్కుకుపోయిన బాధితులకు ఆహారం అందించేందుకు శ్రీ ప్రతిభ , శ్రీగురుదత్త విద్యాసంస్థల వారు యాజమాన్యం నడుము కట్టింది. అందులో భాగంగా 2 వేల పులిహార ప్యాకెట్లను ప్యాకింగ్ చేయించి బస్సుల ద్వారా ప్రకాశం జిల్లా డీఈఓ కార్యాలయానికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ ప్రతిభ , శ్రీగురుదత్త



విద్యాసంస్థల ఛైర్మన్ నల్లూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా వరదలలో చిక్కుక్కున్న ప్రజలను చూసి మనసు కలిచివేసిందన్నారు. వెంటనే ఏదైనా సహాయం చేయాలని నిర్ణయం తీసుకుని వెంటనే ఆహార అందించేందుకు ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా 2 వేల పులిహార ప్యాకెట్లును తయారు చేయించడమే కాకుండా బస్సులలో ప్రకాశం జిల్లా డీఈఓ కార్యాలయానికి చేర్చడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాలలో శ్రీ ప్రతిభ, శ్రీ గురుదత్త విద్యాసంస్థల వైసఛైర్మన్ నల్లూరి సీతారామాంజనేయులు, సీఈవో జయప్రకాష్ నారాయణ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దొనకొండ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కొండారెడ్డిపల్లిలో ఘనంగా శ్రీ కృష్ణ భగవానుడు ప్రతిమ ఊరేగింపు

### నేటితో ముగిసిన కృష్ణాష్టమి వేడుకలు





**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 3)**

త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక కొండారెడ్డి పల్లి -దొనకొండ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంన శ్రీ కృష్ణుడి ప్రతిమను శ్రీ కృష్ణ జన్మాష్టమి రోజు అనగా ఆగస్టు 26న సోమవారం తర్లుపాడు మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో చెన్నకేశవ స్వామి గుడి దగ్గర వేదిక నిర్మించి, కొలువు తీర్చి, స్వామికి ప్రతి రోజు ఉదయం సాయంత్రం జ్ఞాన రీత్యా నిత్య పూజలు, భగవద్గీత శ్లోక పారాయణం చేసి 9వరోజు సెప్టెంబర్ 3న అనగా మంగళవారం శ్రీకృష్ణ ప్రతిమ ఊరేగింపు కార్యక్రమం వేదిక నుంచి మొదలై, వైఎస్ఆర్ విగ్రహం, రామాలయం గుడి బజార్ మీదుగా బి సి కాలనీ తిరిగి చెన్నకేశవ ఆలయం స్టేజీ వద్దకు మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పుర వీధులలో అంగరంగ వైభవంగా జరిగింది. నేటి ఊరేగింపు తో కృష్ణాష్టమి వేడుకలు ముగిసాయి. రమేష్, ప్రసన్న నవ దంపతులు చివరి వరకు పల్లకీ మోస్తూనే కృష్ణ నామ స్మరణ చేస్తూ ఉండడం అందరినీ ఆకట్టుకుంది. గ్రామస్తులు కృష్ణ పరమాత్మ పల్లకీ సేవ జరుపడం చాలా సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో త్రైతసిద్ధాంతం- ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక- కొండారెడ్డిపల్లి దొనకొండ ఉత్సవ కమిటీ, అద్యక్షులు, సభ్యులు టి.ఏడుకొండలు, వీరాంజనేయులు, నాగం వెంగయ్య యాదవు (చంటి) ఏ.చెన్నకేశవులు , ఏ .కాశీ లక్ష్మి, టి.ఆదిలక్ష్మి, జి సరస్వతి, జి సుబ్బమ్మ , బి సీతమ్మ , పి సుబ్బారెడ్డి, పి అనుష, తదితరులు పాల్గొన్నారు.

**ఊరేగింపు, జన్మాష్టమి ఉద్దేశ్యం :** దేవుడే మనిషిగా అవతరించి మనిషిగా జన్మిస్తే ఆయనను భగవంతుడు అని అంటాం. అలాంటి భగవంతుడే శ్రీకృష్ణుడు ఆయనను మాత్రమే అందరూ దైవంగా గుర్తించాలి అని, కృష్ణుడు పౌర్ణమి అమావాస్యలకి మధ్య అష్టమి తిథిలో పుట్టి జ్ఞాన అజ్ఞానములకు వారథిగా ఉన్నాడనీ, ఊరి లోని వారందరికీ ఎరుక పరచుటకు ఈ ఊరు ఎరిగింపు (ఊరేగింపు) కార్యక్రమం చేస్తున్నామని ప్రబోధ సేవా సమితి సభ్యులు తెలిపారు.

# విద్యార్థులకు రుచిగా, సుచిగా ఆహారం అందించాలి

### జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 3)**

నెల్లూరు, జిల్లాలో డొక్కా సీతమ్మ మధ్యాహ్నం బడి భోజనం పాఠశాల విద్యార్థులకు రుచిగా, సుచిగా ఆహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో డొక్కా సీతమ్మ మధ్యాహ్నం బడి భోజనం కార్యక్రమం అమలుపై మండల విద్యాశాఖ అధికారులు, పాఠశాల తల్లుల కమిటీ చైర్‌పర్సన్లు, కుకింగ్ ఏజెన్సీలకు వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో డొక్కా సీతమ్మ మధ్యాహ్నం బడి భోజనం కార్యక్రమంలో 2వేల570 పాఠశాలల్లో 1 లక్ష 66వేల 56 మంది విద్యార్థులు ప్రతిరోజు మధ్యాహ్న భోజనం తీసుకుంటు న్నారన్నారు. మధ్యాహ్నం బడి భోజనం కార్యక్రమం ద్వారా పాఠశాల విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలన్నారు. మధ్యాహ్నం బడి భోజనం కార్యక్రమం ద్వారా పాఠశాలల్లో విద్యార్థుల హాజర శాతాన్ని పెంచాలన్నారు. జిల్లాలో స్థానిక పరిస్థితులను బట్టి పాఠశాలల్లో విద్యార్థులకు ఆహార మెనూలో మార్పులు చేయాలని ఆయన సూచించారు. జిల్లాలోని పాఠశాలల్లో విద్యార్థులు కోరిన విధంగా మధ్యాహ్నం బడి భోజనంలో మార్పులు చేయాలన్నారు. పాఠశాలలలో విద్యార్థులు ఇష్టంగా తినే ఆహారాన్ని అందించడానికి అధికారులు ప్రతిపాదనలు తయారు చేయాలని ఆయన సూచించారు. పాఠశాల తల్లుల కమిటీ చైర్ పర్సన్‌లు పాఠశాలల వాతావరణంలో మార్పులు తీసు కురావా లన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, అసిస్టెంట్ డైరెక్టర్ విజయ్ కుమార్, మండల విద్యాశాఖ అది కారులు, పాఠశాలల ప్రధానో పాధ్యాయులు, కుకింగ్ ఏజెన్సీలు తదితరులు పాల్గొన్నారు.




# పన్ను లేని ఇళ్లను గుర్తించి పన్ను పరిధిలోకి తీసుకురావాలి



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 3)**

వార్డు సచివాలయ అడ్మిన్స్ తో ఆస్తి పన్ను పై సమీక్ష నిర్వహించిన కమీషనర్ కె.వెంకటేశ్వరరావు వార్డు సచివాలయంలోని రెవిన్యూ ఆఫీసర్లు, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు, వార్డ్ అడ్మినిస్ట్రేటివ్ సెక్రెటరీలతో మునిసిపల్ కౌన్సిల్ హాల్ నందు ఆస్తి పన్ను పై సమీక్ష నిర్వహించారు. రెవిన్యూ ఆఫీసర్లు, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు, వార్డ్ అడ్మినిస్ట్రేటివ్ సెక్రెటరీలు ప్రతి రోజు ఉదయము 7 గంటల నుండి 9 గంటల వరకు బకాయి ఉన్న పన్ను వసూలు చేయాలని తెలిపారు. అండర్ అస్సెస్డ్ ఇళ్లను గుర్తించి పన్ను సక్రమముగా విధించాలి. అలాగే పన్ను లేని ఇళ్లను గుర్తించి పన్ను పరిధిలోకి తీసుకు రావాలని ఆదేశించారు. శుభ్రంగా ఉంచుకోవాలని ఖాళీ స్థలాలను గుర్తించి వాటి యజమానులకు తెలియచేయవలసినదిగా, ఖాళీ స్థలాలకు పన్ను లేని యడల పన్ను విధించాలని ఆదేశించారు. మునిసిపల్ దుకాణాలకు సంబంధించిన అద్దె వసూలు బాధ్యతను అడ్మిన్ సెక్రెటరీలకు కేటాయిస్తూ వారి ద్వారా 100% అద్దె బకాయిలను వసూలు చేసే విధముగా సంబంధిత ఆర్.ఓ, ఆర్.ఐలను ఆదేశించారు. సెప్టెంబర్ మాసంతో ఈ అర్ధ సంవత్సరము ముగియనున్నందున 100% పన్ను వసూలు చేసే విధముగా చర్యలు చేపట్టాలని రెవిన్యూ ఆఫీసర్లు, రెవిన్యూ ఇన్స్పెక్టరు, వార్డ్ అడ్మినిస్ట్రేటివ్ సెక్రెటరీలను ఆదేశించారు. ఆర్.ఓ, ఆర్.ఐలు వారికి సంబంధించిన సచివాలయాల అడ్మిన్స్‌తో ప్రతి వారం సమీక్ష నిర్వహించి పన్ను వసూలు మెరుగు పరిచేలా చర్యలు తీసుకోవాలని తెలియచేసారు. నగర ప్రజలు ఈ అర్ధ సంవత్సరమునకు సంబంధించి పన్ను చెల్లించవలసిన వారు వెంటనే చెల్లించ వలసినదిగా కోరారు.

# వరద బాధితులకు హర్షిణి విద్యాసంస్థల అధినేత గోరంట్ల రవికుమార్ చేయూత



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 3)**

రాష్ట్రవ్యాప్తంగా కురిసిన భారీ వర్షాలకు విజయవాడ, రాజధాని పరిసర ప్రాంతాల్లో నివాస ప్రాంతాలు నీట మునిగి ఎంతోమంది ఆహారం లేక పిల్లలు, పెద్దలు ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా స్థానిక ఒంగోలులోని శ్రీహర్షిణి విద్యాసంస్థల అధినేత, దర్శి నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ గోరంట్ల రవికుమార్ విజయవాడ వరద బాధితులకు 2000 మందికి పైగా ఆహారపు ప్యాకెట్లు , వాటర్ బాటిళ్లలను తన సొంత నిధులతో ఏర్పాటుచేసి మంగళవారం నాడు విజయవాడ పంపించారు. ఇవేగాక గతంలో కూడా ఎన్నోసార్లు విపత్తుల సంభవించినప్పుడు గోరంట్ల రవికుమార్ తన సహాయ, సహకారాలు అందించడం జరుగుతూ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో విజేత పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ విజేత రమణ, కళాశాల జీఎం శివరాం , కళాశాల డీన్ దాది ఆంజనేయులు , దుర్గ ఆంజనేయులు, బాలకృష్ణ , ఇతర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# అన్నమ్మ భౌతికాయానికి నివాళులర్పించిన మున్సిపల్ ఛైర్మన్ అబ్దుల్ గఫార్



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 3)**

కనిగిరి మండలం ఏరువారిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ ఏనుబరీ ప్రభాకర్ సతీమణి ఏనుబరి అన్నమ్మ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతు సోమవారం సాయంత్రం మృతి చెందారు. మృతి చెందిన అన్నమ్మ భౌతికాయాన్ని మంగళవారం కనిగిరి మున్సిపల్ ఛైర్మన్ షేక్ అబ్దుల్ గఫూర్ సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏ.ఎం.సీ డైరెక్టర్ చమిడిశెట్టి శ్రీనివాసులు ,విజేత కళాశాల కరస్పాండెంట్ పసుపులేటి అరుణోధర్, మదర్ సేవ సమితి అధ్యక్షులు ఎస్.ఎన్ రసూల్, తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి మండపాలకి అనుమతి తప్పనిసరి




(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 3)

వినాయక చవితి పండుగ సందర్భంగా మండపాలకి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని పొదిలి ఎస్ఐ వి వేమన మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. అలాగే రానున్న పండుగను పురస్కరించుకొని ప్రజలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని, ఎటువంటి రాగద్వేషాలకి తావివ్వకుండా చూసుకోవాలని తెలిపారు.

# తిరుపతి కలెక్టర్ డాక్టర్ వెంకకటేశ్‌ను కలసిన బీజేపీ నాయకులు అపిసెట్టి ఉదయ్ శంకర్



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 3)

తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు ను తిరుపతి జిల్లా కలెక్టర్ ఆఫీస్ నందు గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు అపి సెట్టి ఉదయ్ శంకర్,పుంగనూరు అసెంబ్లీ భారతీయ జనతా పార్టీ కన్వీనర్ మదన్ మోహన్లు మర్యాద పూర్వకంగా కలిశారు.

## గిద్దలూరు అన్న క్యాంటిన్‌కు రూ.30 వేలు విరాళం

### ఎమ్మెల్యే అశోక్‌రెడ్డికి అందజేత



**(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 3)**
గిద్దలూరు పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డిని కలిసి అన్న క్యాంటిన్‌కు రూ.30,000లు విరాళాన్ని సిరి రెస్టారెంట్ ఓనర్స్ మారుడి రవి కుమార్‌రెడ్డి, బాలిరెడ్డి, సంపత్ గార్మెంట్స్ ఓనర్ జిల్లెల సంపత్ కుమార్‌రెడ్డిలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి విరాళాలు ఇచ్చిన వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఖాదర్ వలీ, కమతం శ్రీను పాల్గొన్నారు.

## పునరావాస కేంద్రాలను సందర్శించిన మంత్రులు గొట్టిపాటి రవి కుమార్, అనగాని










**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, సెప్టెంబర్ 3)**
బాపట్ల జిల్లాలోని పునరావాస కేంద్రాలను జిల్లా మంత్రులు గొట్టిపాటి రవి కుమార్, అనగాని సత్యప్రసాద్‌లు సందర్శించారు. రేపల్లె మండలంలోని పెనుమూడి గ్రామంలోని పునరావాస కేంద్రంలోని పల్లెపాలెం గ్రామనికి చెందిన 370 మంది వరద బాధితులను కలిసి వారితో సమావేశం అయ్యారు. బాధితులకు మూడు పూటలా ఆహారం పదార్థాలు, నీరు అందుతున్నాయో లేదో అని అడిగి తెలుసుకున్నారు. ఏ ఒక్కరూ కూడా ఆకలితో ఉండకూడదని అధికారులను మంత్రి గొట్టిపాటి, అనగాని ఆదేశించారు. బాధితులకు అందిస్తున్న వైద్యసాయం పై కూడా ఆరా తీశారు. లంక గ్రామాల నుంచి సురక్షిత ప్రాంతాలకు తరలించాల్సిన వారి వివరాలను అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు.

## ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డిని కలిసిన 35వ డివిజన్ వైసీపీ కార్పొరేటర్ యాకసిరి వాసంతి, యాకసిరి శరత్ చంద్ర



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 3)**
మంగళవారం సాయంత్రం 5 గంటలకు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని 35వ డివిజన్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ యాకసిరి వాసంతి, ఆమె భర్త 35వ డివిజన్ వైసీపీ ఇంచార్జ్ యాకసిరి శరత్ చంద్ర కలిసి పుష్పగుచ్ఛవంతో అభినందించారు అదేవిధంగా వారు తెలుగుదేశం పార్టీలో చేరేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారు.

# మానవతా దృక్పథంతో వరద బాధితులను ఆదుకోవాలి

### డీజేఆర్ ట్రస్ట్ ద్వారా 30 వేల మంది బాధితులకు ఆహార ప్యాకెట్లు, మంచినీళ్ల ప్యాకెట్స్, బిస్కెట్ ప్యాకెట్లు

### ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు















**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 2)**
విపత్తులు వచ్చిన సమయంలో మానవతా దృక్పథంతో ఆదుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందని, అందులో భాగంగానే డీజేఆర్ ట్రస్ట్ ద్వారా 30 వేల మంది వరద బాధితులకు ఆహార ప్యాకెట్లు, మంచినీళ్ల ప్యాకెట్స్, బిస్కెట్ ప్యాకెట్లను పంపించడం జరుగుతుందని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు అన్నారు. నగరంలోని టిడిపి జిల్లా కార్యాలయం నుంచి ఆహార పొట్లాలను ఏర్పాటు చేసిన లారీలను పార్టీ జెండా ఊపి ఆయన విజయవాడకు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన జిల్లాలో వరదల నష్టం లేకపోయినా కృష్ణాజిల్లా, గుంటూరు, బాపట్ల, జిల్లాలు ఎక్కువ శాతం దెబ్బతిన్నాయని, అక్కడ ప్రజలు ఆహారం నీరు లేక కరెంటు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని, వారిని ఆదుకునేందుకు నా వంతు సాయంగా ఆహార ప్యాకెట్లను పంపించడం జరుగుతుందని ఆయన తెలిపారు. నగరంలో ఉన్న స్వచ్ఛంద సంస్థలు బిల్డర్స్ అసోసియేషన్స్ కూడా స్పందించి ఆహార ప్యాకెట్లను లేక వారికి అవసరమైన వస్తువులను పంపించాల్సిన కోరారు. అన్ని నియోజకవర్గాల నుంచి కూడా ఇలాంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజ్, మేయర్ గంగాడ సుజాత, మాజీ ఏఎస్ చైర్మన్లు కామేపల్లి శ్రీనివాసరావు సింగరాజు రాంబాబు, నగర అధ్యక్షులు కోటారి నాగేశ్వరావు, టిడిపి అధికార ప్రతినిధి బండారు మదన్, టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు గోగినేని రామారావు, కామేపల్లి శ్రీనివాసరావు, పెద్దిశెట్టి చంద్ర, మహిళ నేతలు, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు. రాత్రి తెల్లవారులు ఆహార పొట్లాలు తయారీకి కృషి చేసిన అందర్నీ ఆయన అభినందించారు. బిల్డర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నాతోని రఘుబాబు, వీరబాబు తదితరులు కలిసి 1,50,000 నలదును దామచర్ల జనార్ధన్‌లకు అందజేశారు. వారిని ఆయన అభినందించారు.

## కలకత్తా డాక్టర్ అత్యాచారం హత్యను నిరసిస్తూ ధర్నా





**(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, సెప్టెంబర్ 3)**
పశ్చిమ బెంగాల్లో ట్రైనింగ్ డాక్టర్ పై గత నెల 9వ తేదీ జరిగిన హత్యాచారం హత్య ఘటనలలో దోషులను కఠినంగా శిక్షించాలని హనుమంతునిపాడు ఆశ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో పీహెచ్సీ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలు ఆశ వర్కర్స్‌తో పాటు సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డ్యూటీలో ఉన్న డాక్టర్ పై అత్యాచారం చేసి హత్య చేయటం అత్యంత ఘోరమైన చర్యగా వర్ణించారు ఇలాంటి నీచులకు పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం అండగా నిలవడం సిగ్గుచేటు అన్నారు అత్యాచారం చేసి హత్య చేస్తే ఆత్మహత్యగా క్రియేట్ చేసేందుకు స్థానిక డ్యూటీ డాక్టర్ ప్రయత్నం చేయటం నేరం జరిగిన చోట సాక్షాధారాలను చెరిపి వేయడం లాంటి ఘటన చూస్తే దీని వెనుక రుణమాల కాంగ్రెస్ ప్రభుత్వం హస్తము ఉందని అనుమానం వ్యక్తపరిచారు. తమ ప్రభుత్వానికి ప్రజల్లో కాలం చెల్లిద్దని దురుద్దేశం తోటి ప్రభుత్వం అధికార యంత్రాంగం ఈ కేసును మాయ చేసేందుకు విశ్వ ప్రయత్నాలు చేసిందన్నారు . నేరుగా సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవటం సిబిఐ విచారణ వలన మాత్రమే కేసు వాస్తు పరిస్థితులు వెలికి తీసే ప్రయత్నం జరుగుతుందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక రాష్ట్రాలలో మహిళలపై హత్యలు, అత్యాచారాలు దౌర్జన్యాలు దోపిడీలు అధికమయ్యాయన్నారు. మహిళా రక్షణ చట్టం ఉద్యోగులు పని ప్రదేశాలలో అవసరమైన సెక్యూరిటీ సైన్యం సిసి ఫుటేజ్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. దోషులను కఠినంగా శిక్షించడంతోపాటు మరొక ఘటన ఇలాంటివి జరగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. కేసును తప్పుదోవ పట్టించే పద్ధతిలో ప్రయత్నం చేస్తున్న వారిపై సైతం కేసు నమోదు చేయాలని, కేసులో దోషులుగా చేర్చాలని డిమాండ్ చేశారు. ఆశ వర్కర్స్ యూనియన్ నాయకురాలు బాల చెన్నమ్మ మాట్లాడుతూ గత ప్రభుత్వ కాలంలో ఒప్పందం చేసుకున్న హామీలకు ప్రభుత్వం జీవో విడుదల చేయాలని రిటైర్మెంట్ వయస్సును అరవై రెండు సంవత్సరాలకు పెంచాలని మట్టి ఖర్చులు 25000 పెంచి ఇవ్వాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, పని ప్రదేశంలో మౌలిక సదుపాయాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఆశ వర్కర్స్ యూనియన్ సభ్యులు రమణమ్మ ప్రశాంతి రజిని, ప్రమీల గురవమ్మ, దేవమ్మ, లోయసమ్మ మంగమ్మ సుభాషిని, అంకమ్మ, తాపీ వర్కర్స్ యూనియన్ నాయకులు రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రాములు, నాగయ్య, సిఐటియు నాయకులు మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## వినాయక ఉత్సవాలకు ఎమ్మెల్యే అశోక్‌రెడ్డికి ఆహ్వానం



**(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 3)**
గిద్దలూరు పట్టణంలో పొట్టి శ్రీరాములు విగ్రహం ఎదురుగా లైఫ్ స్టైల్, సంపత్ గార్మెంట్స్ షాపుల వద్ద ఈ నెల 7వ తేదీ నుండి జరగబోయే వినాయక చవితి తృతీయ మహోత్సవానికి ముఖ్య అతిథిగా ముత్తుముల అశోక్‌రెడ్డిని ఆహ్వానించారు. గిద్దలూరు గణపతి కమిటీ లీడర్స్ ఆధ్వర్యంలో ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## వరదబాధితులకు మంచినీటి ట్యాంకర్‌లు పంపిన ఎమ్మెల్యే కందుల





**(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 3)**
రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఆదేశాల ప్రకారం రాష్ట్ర మున్సిపల్ మంత్రి పి.నారాయణ రాష్టములోని 3 డివిజన్ నుంచి మంచినీటి సరఫరా ట్యాంకర్లను విజయవాడ వరద బాధితులకు మంచినీటి సరఫరాకు ట్యాంకర్లను పంపమని కోరగా మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పొదిలి నగరపంచాయతీ నుండి 15 ట్యాంకర్లను మంగళవారం పంపారు. ఈ కార్యక్రమంలో పొదిలి మున్సిపల్ ఇంచార్జి కమిషనర్ భూపాల్ రెడ్డి, జిల్లా ముస్లిం మైనార్టీ సెల్ అదేక్షులు షేక్.రసూల్ మహమ్మద్, మండల, పట్టణ కన్వీనర్లు మీగడ.ఓబుల్ రెడ్డి, ముల్లా.ఖుద్దూస్, మాజీ సర్పంచ్ కాటూరి చిన్నబాబు, కాటూరి శ్రీను, ఎస్ఎంభాషా, యాసిన్, అరిక.రాము, అల్లాబకాష్, జిలానీ, మౌలాలి, సురేష్, వి.సూరి,శ్రీకాంత్, ముక్కర.కిరణ్,బుజ్జి, నజీర్, అహమద్, రఫీ, బొడ్డు సుబ్బయ్య, అంకిత మోహనరావు, సామి.రజా.వి.వెంకటేశ్వర్లు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలి

### సీపీఐ

**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇంచార్జి, సెప్టెంబర్ 3)**

నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి దేవండ్ల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం యర్రగొండపాలెంలోని సీపీఐ కార్యాలయంలో సెప్టెంబర్ 1వ తేదీ నుంచి 6వ తేదీ వరకు నిర్వహించే సీపీఐ దేశవ్యాప్త ఆందోళన గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ రోజు రోజుకు నిత్యావసర వస్తువుల ధరలు చుక్కలనంటుతున్నాయి. బియ్యం, పప్పులు, చింతపండు వంటి నిత్యావసర వస్తువులతోపాటు కూరగాయల ధరలు కూడా ఆకాశాన్ని తాకుతున్నాయన్నారు. పేద, సామాన్య, మధ్యతరగతి ప్రజలు ఏం కొనేట్టు లేదు. ఏం తినేట్టు లేదు. దీనికితోడు పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఇబ్బడిముబ్బడిగా పెంచిందన్నారు. పేదల ఆదాయం పెరగకుండా ధరలు విపరీతంగా పెరగడంతో ప్రజా జీవనం అస్తవ్యస్థంగా మారుతోంది. అధిక ధరల తగ్గింపు హామీలు కేవలం ఎన్నికల ప్రచారానికే పరిమితమయ్యాయి. ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా 14 రకాల నిత్యావసర వస్తువులను ఇవ్వాల్సిన ప్రభుత్వాలు కేవలం నాసిరకం బియ్యం పంపిణీతో సరిపెట్టేస్తున్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ సర్కార్ కేవలం కార్పొరేట్ గుత్త పెట్టుబడిదారుల అడుగులకు మడుగులొత్తుతూ పాలన సాగిస్తోందే తప్ప ప్రజా జీవన ప్రమాణాల మెరుగుదలకు ఏమాత్రం ప్రయత్నించడం లేదు. ఒకవైపు కొత్త రేషన్ కార్డుల మంజూరుకు జనాభా లెక్కలతో ముడిపెడుతూ, మరోపక్క కార్డుదారులు మరోసారి ఆధారాలు చూపి రేషన్ కార్డులు పునరుద్ధరించుకోవాలనే నిబంధనలు పెడుతూ రేషన్ కార్డులు కుదించే యోచనలో ప్రభుత్వాలున్నాయి. దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలనే సుప్రీం కోర్టు ఆదేశాలను బేఖాతరు చేస్తున్నాయి. పేదరిక నిర్మూలనతోపాటు ప్రజలకు పౌష్టిక ఆహారం అందించే బాధ్యత నుండి ప్రభుత్వాలు తప్పుకునేందుకు చూస్తున్నాయన్నారు. తాము కేంద్రంలో అధికారం చేపట్టిన 100 రోజుల్లో ధరల భారాలు తగ్గిస్తామంటూ 2014 ఎన్నికలకు ముందు నరేంద్ర మోడీ ఇచ్చిన హామీలు 10 ఏళ్లు దాటినప్పటికీ అమలుకు నోచుకోలేదు. ఆహార భద్రతా చట్టం పకడ్బందీ అమలు, ధరల స్థిరీకరణ



నిధి, రైతుల పంటలకు గిట్టుబాటు ధర వంటి హామీలు ఏ ఒక్కటీ నెరవేర్చలేదు. పైగా 2014 నాటినుండి ఇప్పటివరకు అన్ని వస్తువుల ధరలు దాదాపు 200 శాతానికి పైగా పెరిగాయన్నారు. వంటగ్యాస్ ధర రూ. 400 నుండి రూ. 950లకు, బియ్యం కిలో రూ.20లు నుండి రూ.70లకు, కందిపప్పు కిలో రూ.65 నుండి రూ.210లకు, వేరుశనగనూనె రూ.60 నుండి రూ.220లకు, పెట్రోల్ లీటరు రూ.60 నుండి రూ.110లకు, డీజిల్ లీటర్ రూ.50 నుండి రూ.98లకు చేరాయి. టమాటా, ఉల్లిపాయలు, మిర్చి, కూరగాయల ధరలు కిలో రూ.100లు దాటేస్తున్నాయన్నారు. జన జీవనాన్ని అస్తవ్యస్థం చేస్తున్న అధిక ధరలను అరికట్టి, పెరిగిన ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) జాతీయ సమితి పిలుపులో భాగంగా 2024 సెప్టెంబర్ 1వ తేదీ నుండి 6వ తేదీ వరకు మన రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల్లో సీపీఐ ప్రజాందోళనలను నిర్వహించనుందన్నారు. ఈ ఆందోళనలలో యావన్మంది ప్రజానీకం పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు టిసిహెచ్ చెన్నయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, త్రిపురాంతకం మండల కార్యదర్శి బాణాల రామయ్య, నాయకులు వై వెంకట శివయ్య, తదితరులు పాల్గొన్నారు.

## శంకర్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన వైసీపీ ఇన్‌ఛార్జి దద్దాల

### ఆర్థిక సాయం అందజేత



**(షణ్ముఖ వెలుగు, పామూరు, సెప్టెంబర్ 3)**

మండలంలోని వగ్గంపల్లి పంచాయతి వైసీపీ కార్యకర్త బైరెడ్డి శంకర్ రెడ్డి ఇటీవల బైక్ ప్రమాదంలో మరణించిన విషయం తెలుసుకుని మంగళవారం ఆ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి రూ.50,000 ఆర్థిక సాయం చేసి అన్ని విధాలుగా అండగా ఉంటామని ఆ కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు కల్లూరి రామిరెడ్డి, అంబటి కొండారెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షులు సెంట్రింగ్ చాంద్ బాషా, గట్లా విజయభాస్కర్ రెడ్డి, శ్రీరామ్ శ్రీను,జొన్నలగడ్డ ప్రహ్లాద,వెంకట నారాయణ, గంధం భాస్కర్, గుమ్మల్ల వెంకటేశ్వర్లు, మడతల చిరంజీవి, తెలీకుట్ల శ్రీను, ఎలిహేజర్,నాయబ్ రసూల్ (బడే )డబ్బుకొట్టు వెంకటేష్, జయరావు, స్వర్ణ ఏడుకొండలు రెడ్డి, ఆదినారాయణ రెడ్డి, గోబ్బిళ్ల శ్రీను, నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ మర్రి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నాయకులు నక్కా మాల్యాద్రి రెడ్డిని పరామర్శించిన దద్దాల



**(షణ్ముఖ వెలుగు, పామూరు, సెప్టెంబర్ 3)**

మండలంలోని కంబాలదిన్నె పంచాయతీకి చెందిన వైసీపీ నాయకులు నక్కా మాల్యాద్రిరెడ్డి హృదయ సంబంధిత వ్యాధి కారణంగా ఇటీవల స్టంట్ వేయటం కారణంగా బాధపడుతున్న విషయం తెలుసుకుని మంగళవారం పరామర్శించి ప్రస్తుతం తన ఆరోగ్య పరిస్థితులను ఆరాతీసి త్వరగా కోలుకోవాలని దద్దాల నారాయణ యాదవ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు కల్లూరి రామిరెడ్డి, అంబటి కొండారెడ్డి, గట్లా విజయభాస్కర్ రెడ్డి, పిచ్చాల తిరుపతిరెడ్డి, హజరత్‌రెడ్డి, ఎంపీటీసీ నీలం శ్రీరాములు, ఎస్సీ సెల్ నాయకులు నీలం వెంకటేశ్వర్లు, చింతగుంట రోసిరెడ్డి, వెన్నం వెంకటరెడ్డి, మూల రమణారెడ్డి,నక్కా మాలకొండారెడ్డి, కాకర్ల నరసింహం,ఆదినారాయణరెడ్డి, స్వర్ణ ఏడుకొండలు రెడ్డి, గోబ్బిళ్ల శ్రీను, గోన దానయ్య, ఈర్ల శ్రీను, సోషల్ మీడియా కన్వీనర్ మర్రి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన పంటల వివరాలు తయారు చేయండి

### గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల



**(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 3)**

గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి మంగళవారం నియోజకవర్గంలోని సిరికల్చర్, హార్టీకల్చర్, అగ్రికల్చర్ అధికారులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని గ్రామాల్లో నమోదైన వర్షపాతం, వర్షాలు, వరదల ఉధృతి వలన నష్టపోయిన పంటల వివరాలు సేకరించి, రైతులకు పంట నష్ట పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా ఉద్యానవన పంటల సాగు పై రైతులకు అవగాహన కల్పిచాలని, రైతాంగానికి ప్రభుత్వం కల్పించే అవకాశాలను క్షేత్రస్థాయిలో తెలియచేయాలన్నారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా పరిపాలన కొనసాగిస్తున్న ఎన్డీయే ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా అధికారులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏడీఏ బాలాజీ నాయక్, సిరికల్చర్ టీపీవో పాండురంగారెడ్డి, హార్టికల్చర్ హెచ్‌ఓలు శ్వేతా, విష్ణు ప్రియ, రెవిన్యూ ఏఎస్‌వో మున్వర్, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన







**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 3)**

ఆర్‌ఎంపీ క్రీ.శే.డా.ఖాజా వలి (భాషా), క్రీ.శే.షేక్.అబ్దుల్ బషీర్, క్రీ.శే.కె ప్రేమ్ కుమార్ వర్ధంతిల సందర్భంగా కిమ్స్ హాస్పిటల్ ఒంగోలు వారి సహకారంతో జరిగిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ నాలుగేళు ్లగా షేక్ ఖాజా వలి కుమారుడు షేక్ ఖాజా హుస్సేన్ రాజకీయాలకతీతంగా నిరంతరం సేవా కార్యక్రమాలు కొనసాగిస్తు న్నారన్నారన్నారు. గ్రామీణ పేదలకు కార్పొరేట్ వైద్య సేవలందించే లక్ష్యంగా చూపుతున్న ఔదార్యం మరువలేనిదన్నారు. నిరుపేదలకు ఆరోగ్యం తలంపుతో మెగా వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం ప్రశంసనీయమన్నారు. ఆయన చేస్తున్న ప్రజాసేవకు కిమ్స్ హాస్పిటల్ తమవంతు కర్తవ్యంగా ముందుకు రావడం అభినందనీయమన్నారు. డాక్టర్ ఎ వి రెడ్డి మాట్లాడుతూ కిమ్స్ కార్పొరేట్ వైద్య సేవలు అందించాలని సంకల్పంతో గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తుందన్నారు. ఉచిత వైద్య శిబిరాన్ని కిమ్స్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ ఎ వి రెడ్డి, డాక్టర్ బండి కిరణ్ జ్యోతి,డాక్టర్ రామాంజి నేయులు ప్రత్యేకంగా పరివేక్షించారు. ప్రతి నిత్యం క్యాంపులో ఏర్పాట్లు, పరీక్షలు, మందులు పంపిణీ కార్యక్రమాలు ఎప్పటికప్పుడు అడిగి తెలుసుకుంటూ క్యాంపు విజయవంతానికి కృషి చేశారు. ఆర్‌ఎంపీ శ్రీ శే డాక్టర్ ఖాజా వలి చిత్రపటానికి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, వైద్యులు పూలమాలలు వేసి నివాళులర్పించి, అనంతరం వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. వైద్య శిబిరంలో పలు వ్యాధులకు సంబంధించిన 250 మందికి ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేశారు. బీపీ, షుగర్, ఈసీజీ పరీక్షలు నిర్వహించారు. అనంతరం మొక్కలు నాటి, పేదలకు అన్నదానం చేసారు. కార్యక్రమంలో షేక్ ఖాజా హుస్సేన్ ,మస్తాన్ షరీఫ్ ,ఖాజావలి, సమీర్, తన్వీర్ ,హబీబ్, షరీఫుద్దీన్, షాహిద్, సుమ్మెర్, సుమన్ అక్బర్, రాజ్ కుమార్, డాక్టర్ నాయక్ రసూల్ ,మదర్ సేవ సమితి అధ్యక్షులు ఎస్ ఎన్ రసూల్,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, జి ఎస్ అండ్ జి డి కె ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవకుమార్, ఖాజా హుస్సేన్ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## రుచిగా, సుచిగా విద్యార్థులకు అహారాన్ని అందించాలి

### జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 3)**



జిల్లాలో డొక్కా సీతమ్మ మధ్యాహ్నం బడి భోజనం పాఠశాల విద్యార్థులకు రుచిగా సుచిగా ఆహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో డొక్కా సీతమ్మ మధ్యాహ్నం బడి భోజనం కార్యక్రమం అమలుపై మండల విద్యాశాఖ అధికారులు, పాఠశాల తల్లుల కమిటీ చైర్పర్సన్లు, కుకింగ్ ఏజెన్సీలకు వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో డొక్కా సీతమ్మ మధ్యాహ్నం బడి భోజనం కార్యక్రమంలో 2వేల570 పాఠశాలల్లో 1 లక్ష 66వేల 56 మంది విద్యార్థులు ప్రతిరోజు మధ్యాహ్న భోజనం తీసుకుంటు న్నారన్నారు. మధ్యాహ్నం బడి భోజనం కార్యక్రమం ద్వారా పాఠశాల విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలన్నారు. మధ్యాహ్నం బడి భోజనం కార్యక్రమం ద్వారా పాఠశాలల్లో విద్యార్థుల హాజర శాతాన్ని పెంచాలన్నారు. జిల్లాలో స్థానిక పరిస్థితులను బట్టి పాఠశాలల్లో విద్యార్థులకు ఆహార మెనూలో మార్పులు చేయాలని ఆయన సూచించారు. జిల్లాలోనిపాఠశాలల్లో విద్యార్థులు కోరిన విధంగా మధ్యాహ్నం బడి భోజనంలో మార్పులు చేయాలన్నారు. పాఠశాలలలో విద్యార్థులు ఇష్టంగా తినే ఆహారాన్ని అందించడానికి అధికారులు ప్రతిపాదనలు తయారు చేయాలని ఆయన సూచించారు. పాఠశాల తల్లుల కమిటీ చైర్ పర్సన్ లు పాఠశాలల వాతా వరణంలో మార్పులు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, అసిస్టెంట్ డైరెక్టర్ విజయ్ కుమార్, మండల విద్యాశాఖ అధికారులు, పాఠశాలల ప్రధానో పాధ్యాయులు, కుకింగ్ ఏజెన్సీలు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు సహాయంగా పారిశుధ్య కార్మికులు





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 3)**

విపరీత వర్షాలకు విజయవాడ నగరములో రోడ్ల పై వర్షపు నీరు నిలిచి ప్రజలు ఇబ్బంది పడుతున్నందున నగరంలో పారిశుధ్య పనులు నిర్వహించేందుకు ఒంగోలు నగర పాలక సంస్థ నుండి 105 మంది పారిశుధ్య కార్మికులను, 10 మంది వార్డ్ శానిటేషన్ , ఎన్విరాన్మెంట్ సెక్రటరీలను, ఇద్దరి శానిటరీ ఇన్స్పెక్టర్లను 2 ఆర్.టి.సి బస్సుల ద్వారా విజయవాడ పంపించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమములో కమీషనర్ కోడూరు వెంకటేశ్వరరావుతో పాటు నగర మేయర్ గంగాడ సుజాత, డిప్యూటీ మేయర్ వేమూరి సూర్యనారాయణ (బుజ్జి), 35వ డివిజన్ కార్పొరేటర్ శాండిల్య, యంహెచ్ఓ మనోహర్‌రెడ్డి, శానిటరీ సూపర్వైజర్ పిచ్చయ్య, మేనేజర్ శ్రీహరి, శానిటరీ ఇన్స్పెక్టర్లు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు సరస్వతి కాలేజేస్ అధినేత రమణారెడ్డి రూ.7లక్షలు, మేదరమిట్ల సుబ్బయ్య ఒక లక్ష విరాళం





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 3)**

విజయవాడ కలెక్టర్ క్యాంపు కార్యాలయం నందు మంత్రి నారా లోకేష్‌కి ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు చేతుల మీదగా వరద బాధితులకు సరస్వతి కాలేజేస్ అధినేత రమణారెడ్డి రూ. 7లక్షలు, మేదరమిట్ల సుబ్బయ్య ఒక లక్ష విరాళం అందించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ వారి దాతృత్వానికి మరింత సహకారం అందిస్తే మరింత మంది పేదలకు న్యాయం చేయవచ్చన్నారు.

## పాత గొడవల నేపథ్యంలో వ్యక్తిపై దాడి

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 3)**



పాత గొడవల నేపథ్యంలో వ్యక్తిపై దాడి చేసిన సంఘటనపై పట్టణ పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం పట్టణంలోని చిన్నమసీదు ప్రాంతంలో నివాసముండే షేక్ మహమ్మద్, ఎమ్ఎరికె, బాషాల మధ్య పాత గొడవలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో మంగళవారం ఇళ్లవద్ద మహిళల మధ్య జరిగిన వాగ్వాదంలో తనపై ఎన్ఆర్కె బాషా, ఆయన కుమారులు దాడి చేశారని మహమ్మద్ పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. ఈ సంఘటనలో మహమ్మద్కు గాయాలు కావడంతో జిజిహెచ్‌కు తరలించి అనంతరం మెరుగైన చికిత్స కోసం ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. కాగా ఎన్ఆర్‌కె బాషా కూడా మహమ్మద్ దాడి చేశారని పోలీసులకు ఫిర్యాదు చేశాడు.


On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL 16448. e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# రైతుల రుణం తీర్చుకుంటా

## విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సాగునీటి కాలువల్లో పూడిక తీతకు ప్రొక్లైన్ ఏర్పాటు

## విడవలూరు మండలం వరిణి నుంచి ప్రారంభం

## రైతుల మోముల్లో ఆనందం

## చేపల చెరువుల్లో చికెన్ వేస్ట్ మేతగా వాడితే కఠిన చర్యలు

## ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 3)

ప్రతి ఎకరాకు సాగు నీరందించి రైతులకు అండగా ఉంటానన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. విడవలూరు మండలం వీరారెడ్డి పాళెం గ్రామంలోని కడిదేవి కాలువలో విపిఆర్ ఫౌండేషన్ ద్వారా చేపట్టిన పూడికతీత పనులను ఆమె ప్రారంభించారు. క్లీన్ కోవూరు పేరిట విపిఆర్ ఫౌండేషన్ సౌజన్యంతో కోవూరు పడుగుపాడు గ్రామాలలో గత నెల రోజుల నుంచి డ్రైనేజ్ కాలువలలో పూడిక తీసే పనులు జరుగుతున్నాయి. ఏళ్ళ తరబడి సాగునీటి కాలువలలో సిల్ట్ తీయకపోవడంతో ఆయుకట్టు చివరి భూములకు నీరందడంలేదని రైతులు తన దృష్టికి తెచ్చారన్నారు. పలు గ్రామాలలో వర్షా కాలంలో వరద నీళ్ళు పంట పోలాల్లోనికి వచ్చి వరి పైరు మురుగుడుకు గురవుతున్న సమస్యలు పునరావృత్తం కాకుండా ఉండాలంటే పూడిక తీయడమే పరిష్కారమని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో విపిఆర్ ఫౌండేషన్ ద్వారా ప్రోక్లైన్ ఏర్పాటు చేశామన్నారు. "క్లీన్ కోవూరు" కార్యక్రమంలో భాగంగా తమ విపిఆర్ ఫౌండేషన్ కు చెందిన ప్రోక్లైన్ కోవూరు గ్రామంలో మురుగు కాలువలలో పూడిక తీసే పనిలో ఉందన్నారు. కోవూరులో బాపన కాలువ, బుర్రగుంట చేను కాలువలతో పాటు చిన్న పడుగుపాడులోని పీటర్ కెనాల్, సవక చేను కాలువలలో సిల్ట్ తొలగించినట్లు తెలిపారు. రైతుల కోసం ప్రత్యేకంగా సాగునీటి కాలువలలో పూడిక తీయడానికి రెండో ప్రోక్లైన్ ఏర్పాటుచేసినట్లు వివరించారు. రానున్న వర్షాకాలంలో కాలువలకు గండ్లు పడితే అత్యసరంగా పూడ్చడం కోసం కోవూరు నియోజకవర్గ రైతుల అవసరాల కోసం మరో ఎక్సవేటర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కడిదేవి కాలువ సిల్ట్ తీస్తే అలగానిపాడు, వీరారెడ్డి పాళెం, వరిణి గ్రామాలలోని పంట పొలాల నుంచి వచ్చే వేస్ట్ వాటర్ ను బయటకు పంపవచ్చున్నారు. స్థానికుల ఫిర్యాదుతో చికెన్ వ్యర్థాలను చేపల చెరువులలో మేతగా వాడే రైతులపై ఆగ్రహావేశాలు వ్యక్తం చేసారు. చికెన్ వ్యర్థాలతో పాటు జంతు కళేబరాలు కూడా చేపల చెరువుల్లో మేతగా వేస్తూ గ్రామాలను దుర్గంధ భరితంగా మార్చే వారిపై కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. చికెన్ వ్యర్థాలకు తరలించే వాహనాలను సీజ్ చేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విడవలూరు టిడిపి అధ్యక్షులు చేముకుల శ్రీనివాసులు, మండల టిడిపి ఇంచార్జ్ అడపాల శ్రీధర్ రెడ్డి, టిడిపి నాయకులు బెజవాడ వంశి రెడ్డి, బెజవాడ గోవర్ధన్ రెడ్డి, పాశెం శ్రీహరి రెడ్డి, స్థానిక ఎంపిటిసి రవిచంద్ర,వరిణి రాజన్న, మల్లికార్జున, మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సేవా కేంద్రం పరిధిలో పొలంబడి కార్యక్రమం





(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, సెప్టెంబర్ 3)

మండల కేంద్రంలో సీతారాంపురం రైతు సేవా కేంద్రం నందు ఉపేంద్రపురం గ్రామంలో సదరు పొలంబడి నందు కంది పంటపై దున్నకం నుంచి విత్తనం వేయటం పంట వచ్చిన తరువాత మార్కెట్లో అమ్ముకోవడం వరకు రైతులకు అవగాహన కల్పించారు. ఆరోగ్య కరమైన పంటలు పండించడం. శత్రువు పురుగులు గుర్తించట నివారించడం. మిత్ర పురుగులను గురించి సంరక్షించటం పేర్లపై పురుగు మందులు నివారించి పర్యావరణాన్ని కాపాడటం వారానికి ఒకసారి తప్పక పొలంబడి కి వెళ్లి పరిశీలించి చర్యలు చేపట్టట. పొలంబడి ఉద్దేశం విత్తనం నుండి విత్తనం తీయు పద్ధతులు మొక్కల పెరుగుదల ధర్మాలు మిత్ర పురుగులు సంరక్షణ ఆరోగ్యం అంశాలు వృక్ష , జీవ సంబంధమైన కీటక నాశనాలు గురించి తెలిపారు. రైతులకు వర్షంలో పడుతున్నాయి కావున కంది పంట విత్తనాలకు విత్తన శుద్ధి గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంబంధిత ఈ వి రమణ , ఎం ఏ ఓ. కే వెంకటరమణ, ఏఈఓ గోపికృష్ణ వి ఏ ఏ నవ్య , రైతులు పాల్గొన్నారు.

## వినాయక విగ్రహాలకు అనుమతి తప్పనిసరి



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 3)

మార్కాపురం పట్టణంలో రాబోవు వినాయక చవితి పండుగ సందర్భంగా ఎవరైన వారి వార్డుల్లో, బజారులలో వినాయకుడు విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలంటే, నిమజ్జనంకు పట్టణ పోలీసు వారి నుంచి ముందస్తుగా అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మార్కాపురం పట్టణ ఎస్ఐ సైదుబాబు ప్రజలకు మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వినాయక చవితి పండుగ సందర్భంగా వినాయక మంటపం ఏర్పాటు చేయు ప్రజల కోసం ప్రత్యేకంగా ఒక సింగిల్ విండో క్లియరెన్స్ విధానం తీసుకుని వచ్చిందని, ఇంతకు ముందు వినాయక మంటపం ఏర్పాటు కోసం ప్రజలు అగ్నిమాపక శాఖ, పురపాలక శాఖ, విద్యుత్ శాఖ, పోలీసు శాఖల నుంచి నిరభ్యంతర(ఎన్‌వోసీ) పత్రం తీసుకోవలసి ఉండేదని, దీని కోసం ప్రజలు ఆయా శాఖల చుట్టూ తిరగవలసి వచ్చేది. ప్రజల వెసులుబాటుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ సింగిల్ విండో క్లియరెన్స్ విధానం రూపొందించిందని మార్కాపురం పట్టణంలో ఎవరు గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేయాలనుకున్న సింగిల్ విండో క్లియరెన్స్ తీసుకోవాలని అన్నారు. ఇందుకోసం సెల్: 7995095800 నంబర్‌కు వాట్సప్‌లో హాయ్ అని మెసేజ్ పంపితే సింగిల్ విండో క్లియరెన్స్ కోసం విధివిధానాలను వారు మీకు పంపుతారని ఆయన తెలిపారు. వినాయకుని విగ్రహాలు ఏర్పాటు చేసే వారందరూ తగిన జాగ్రత్తలు తీసుకుంటూ, ఎటువంటి ప్రమాదాలు జరగకుండా పండుగను ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని ఎస్ఐ సైదుబాబు తెలిపారు.

## పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించాలి

### సిపిఐ డిమాండ్




(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జి, సెప్టెంబర్ 3)

రాష్ట్ర సమితి పిలుపు మేరకు, మంగళవారం ఉదయం సూళ్లూరుపేట రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయం వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ సూళ్లూరుపేట, సత్యవేడు నియోజకవర్గం సమితి ధర్నా నిర్వహించి అనంతరం సూళ్లూరుపేట రెవెన్యూ డివిజనల్ అధికారి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ ధర్నాలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తిరుపతి జిల్లా కార్యదర్శి పి. మురళి మాట్లాడుతూ గత 2014 సంవత్సరం నుంచి కేంద్రంలోని భాజపా పార్టీ అధికారంలోకి వచ్చి 200 నుంచి 300 శాతం పైగా ధరలు పెరిగిపోవడం జరిగింది. నిత్యవసరమైన పప్పు దినుసులు, వంటల నూనెలు, బియ్యం ,చింతపండు ,కాయగూరలు ధరలు ఆకాశం అంటి సామాన్య , మధ్యతరగతి ప్రజలు కనీసం మూడు పూటలా తిండికి నోచుకోని దుస్థితిలో ఉన్నారు. మన దేశ ప్రధాని భారతదేశం వెలిగిపోతుందని అని చెప్పుకొని కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్నారని, కనీసం పేద ప్రజల వైపు కన్నెత్తి చూసిన తగలలేవని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా డీజిల్, పెట్రోల్ ,వంట గ్యాస్ ల ధరలు విపరీతంగా పెరిగిపోయిందని, సామాన్యులకు అందుబాటులో లేకుండా పోయిందని, పెట్రోల్ డీజిల్ ధరలు పెరిగినందువలన రవాణా చార్జీలు పెరగడంతో ఇది నిత్యవసర వస్తువుల ధరలపై విపరీతమైన ప్రభావం చూపిస్తుంది. దేశంలోని సామాన్యులు. మధ్యతరగతి ప్రజలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని ఆయన తెలిపారు. వ్యవసాయ రంగంపై సవతి తల్లి ప్రేమ చూపిస్తూ రైతులకు రావలసిన కనీస మద్దతు ధర కూడా నోచుకోవడం లేదని అప్పులోబిలో కూరుకుపోయిన రైతులు మోడీ పరిపాలనలో ఈ 10 ఏళ్లలో 1, 30 వేలమంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆయన తెలిపారు. సత్యవేడు నియోజకవర్గం ఎ.చిన్ని రాజ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చిరు వ్యాపారులను, కార్మికులను గాలికి వదిలి కార్పొరేట్లకు ఊడిగం చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.




## వరద బాధితులకు ది గోల్డ్ సిల్వర్ అండ్ డైమండ్ మర్చంట్ అసోసియేషన్ వాటర్ బాటిళ్ల సాయం





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 3)

విజయవాడ వరద బాధితులకు సహాయాన్ని అందించమని వ్యాపారవేత్తలను ప్రకాశం జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా కోరడంతో ది గోల్డ్ సిల్వర్ అండ్ డైమండ్ మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈరోజు ప్రకాశం జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియాను కలిసి రూ.1,11,000తో 20వేల వాటర్ బాటిల్స్ ను అందజేశారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ వరద బాధితులకు సహాయాన్ని అందించడంలో మమ్మల్ని భాగస్వాములు చేసినందుకు కలెక్టర్‌కి కృతజ్ఞతలు తెలిపారు, అలాగే మిగతా వ్యాపార సంస్థలు ముందుకు వచ్చి వరదల్లో చిక్కుకొని ఇబ్బంది పడుతున్న వాళ్లకు సహాయాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ తాతా ప్రసాద్, సెక్రటరీ పేర్ల రమేష్ కుమార్, వేమూరి బుజ్జి, చెంచు రామారావు, వేమూరి గణేష్, కె.పురుష్ తదితరులు పాల్గొన్నారు.

## జనసైనికుడు శంఖు సురేష్ నేతృత్వంలో విద్యార్థులకు పుస్తక వితరణ

(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జీ, సెప్టెంబర్ 3)

తిరుపతి జిల్లా, సూళ్ళూరుపేట పట్టణం మన్నారు పోలూరు గ్రామంలో జనసైనికుడు, బలిజసేన అధ్యక్షుడు శంఖు సురేష్ నాయకత్వం ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాలలో జనసేన పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, శ్రేయోభిలాషుల సమక్షంలో శంఖు సురేష్ కేకు కట్ చేసి, పవన్ కళ్యాణ్ పట్ల తన అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం, పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్స్, మరియు స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సదవకాశంలో విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను అందించడం ద్వారా విద్యను ప్రోత్సహించడమే కాకుండా, సమాజ సేవలో తన పాత్రను కొనసాగిస్తూనే ఉంటానని శంఖు సురేష్ వెల్లడించారు. శంఖు సురేష్ తన సామాజిక సేవలతో స్థానిక ప్రజల హృదయాలలో ప్రత్యేక స్థానం సంపాదించుకొన్నారని పలువురు శ్లాగించారు. స్థానిక పాఠశాలకు పుస్తకాలు, వనరులు అందించడం ద్వారా విద్యార్థుల శిక్షణను మెరుగుపర్చడంలో ముందుంటారని, శంఖు సురేష్ చేయూతతో పాఠశాల ఇంకా సురక్షితమైన వాతావరణంలో ఉంటుందని ఉపాధ్యాయులు ఆయనను మెచ్చుకొన్నారు.తన సేవలన్నీ ఒకే లక్ష్యాన్ని ప్రదర్శిస్తాయని, విద్యను ప్రోత్సహించడం, పేద విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలను అందించడం, సమాజంలో ఒక మంచి మార్పు తీసుకురావడం, శంఖు సురేష్ అందరికీ అందుబాటులో ఉంటున్న నిస్వార్థ సేవా పరుడనీ, సేవా కార్యక్రమాలు నిర్వహించి , మానవత్వాన్ని ప్రతిబింబించడమే కాకుండా, తద్వారా సమాజంలో మంచి విలువలు పెంచే దిశగా ఆయన కృషి చేస్తున్నారని పలువురు అన్నారు. కార్యక్రమంలో శంఖు సురేష్‌తో పాటు పాల్గొన్న వారిలో సాగి హరీ, సాగి సాయి, సురేష్ కుమార్, శంఖు సాయి, ప్రసాద్, హరిబాబు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కుప్పం పాటి నాగరాజు, మోదుగుల మోహన్, నాపా శ్రీనివాసులు, పాముల శ్రీనివాసులు, సి. హెచ్ సురేష్, సెంట్రింగ్ ప్రసాద్, సమాధి రమేష్, మస్తాన్, ధన శేఖర్, పముజుల చలపతి, గ్రామస్తులు పాల్గొన్నారు.





## బాలురు, బాలికలు అండర్ 14, 17 ఏజ్ గ్రూపులో ప్రతిభ

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 3)

2023-2024 సంవత్సరంలో జరిగిన ఎస్జీఎఫ్ గేమ్స్‌లో ప్రకాశం జిల్లా సాధించిన అచీవ్మెంట్స్ మొత్తము 46ల విభాగాలలో బాలురు, బాలికలు అండర్ 14,అండర్ 17 ఏజ్ గ్రూపులో దాదాపు 1400 మంది విద్యార్థులు ప్రకాశం జిల్లా తరపున స్టేట్ టోర్నమెంట్లో పాల్గొన్నారు. అందులో భాగంగా ప్రకాశం జిల్లాకు హ్యాండ్ బాల్, బేస్బాల్, కోకో, కరాటేలో గోల్డ్ మెడల్స్, రగ్బీ, కబాడీ ,సెపక్తక్రా బ్రాంజ్ మెడలు, ఫెన్సింగ్, ఫెన్సింగ్ జూడో సిల్వర్ మెడలు రెజ్లింగ్ బాక్సింగ్ సిల్వర్ మెడలు పవర్ లిఫ్టింగ్‌లో ఓవరాల్ ఛాంపియన్షిప్ ప్రకాశం జిల్లా కైవసం చేసుకుంది. అలాగే అండర్ అండ్ 14లో 16 మంది అండర్ 17లో 20 మంది 46 మంది నేషనల్ పార్టిసిపేషన్ చేయడం జరిగింది. ఈ విజయానికి సహకరించిన వ్యాయామ ఉపాధ్యాయులకు మీడియా మిత్రులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## ధర్మారావును పరామర్శించిన కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల

(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 3)



ఇటీవల ప్రమాదవశాత్తు కాలు ఫ్రాక్చర్ అయిన ముచ్చర్ల ధర్మారావును కనిగిరి వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితి పై వివరాలను అడిగి తెలుసుకున్నారు. వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పీడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, వాసవి సముదాయాల జాతీయ అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు, కనిగిరి జెడ్పిటిసి కస్తూరి రెడ్డి , మాదాల సూరిబాబు మాదాల వెంకట సుబ్బారావు, వెంగళరావు గుప్తా, పడిగమల్ల వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ దేవకి రాజీవ్ కోఆప్షన్ చింతం శీను, సర్పంచ్ స్వర్ణ ఏడుకొండలు రెడ్డి, గొబ్బెల్ల శ్రీను, దాదిరెడ్డి మాలకొండరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు





**(షణ్ముఖ వెలుగు, టంగుటూరు, సెప్టెంబర్ 3)**
టంగుటూరు మండలం కందులూరు గ్రామంలోని ప్రాథమికొన్నత పాఠశాలలో ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు సందర్భంగా స్థానిక గ్రామ పెద్దలు దామచర్ల బసవయ్య, ఉప్పలపాటి రామరాజు రామిశెట్టి దాసయ్య, పసుపులేటి వెంకటేశ్వర్లు, మన్నం వెంకయ్య గార్ల ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు వాటర్ బాటిల్స్, నోటు పుస్తకములు జామెంట్రీ బాక్సులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులకు స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా దామచర్ల బసవయ్య మాట్లాడుతూ ఎల్లవేళలా పాఠశాల అభివృద్ధికి మా సహాయ, సహకారాలు ఎప్పుడూ ఉంటాయని తెలిపారు అలాగే పెద్దలు ఉప్పలపాటి రామరాజు మాటాడుతూ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లాగా విద్యార్థులు కూడా సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని, అలాగే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు పెద్దలు మన్నం వెంకయ్య గారు మాట్లాడుతూ అటు చలనచిత్ర రంగంలోనూ, ఇటు రాజకీయాల్లోనూ తనదైన శైలిలో రాణిస్తున్న నిజమైన నాయకుడు పవన్ కళ్యాణ్ అని అన్నారు. రామిశెట్టి దాసయ్య మాటలాడుతూ పవన్ కళ్యాణ్ తరపున ఈ కందులూరు గ్రామంలో తమ వంతు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. అలాగే పెద్దలు పసుపులేటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మా గ్రామ అభివృద్ధి విషయంలో ముందడుగులో మేము ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన వీర మహిళలు అప్పి శెట్టి అనూష, పసుపులేటి ప్రసన్న పాఠశాల ఉపాధ్యాయులు సిహెచ్ .శ్రావణ్ కుమార్, ఎన్ రాధిక రాణి , కె వెంకటేశ్వర్లు. కె.నరేంద్ర కుమార్ , టి.వెంకటేశ్వర్లు, బి.సుభాషిని, కే.వసుంధర తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్, ఎస్ఐని కలిసిన టీఎన్‌యస్ఎఫ్ నాయకులు



**(షణ్ముఖ వెలుగు, బేస్తవారిపేట, సెప్టెంబర్ 3)**
మండల తహసీల్దార్, ఎస్ఐలను టీఎన్‌యస్ఎఫ్ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, టీడీపీ కార్యకర్తలు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు.

## విజయవాడ వరద ప్రాంతాల సహాయ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే జూలకంటి



**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, సెప్టెంబర్ 3)**
ఇటీవల కాలంలో కురిసిన భారీ వర్షాలకు ముంపుకు గురైన విజయవాడ పట్టణంలో నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం మంత్రి కింజరపు అచ్చం నాయుడుతో కలిసి ముంపు గురైన ప్రాంతాల్లో సహాయ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడ నివసిస్తున్న ప్రజలకు మంచినీరు, పాలు, భోజనం అందించారు. ముంపు గురైన ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సహాయ, సహకారాలు గురించి అడిగి తెలుసుకున్నారు.

## వరద బాధితులకు ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం లక్ష రూపాయల సాయం



**(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 3)**
గిద్దలూరు ప్రాంతంలోని ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయవాడ వరద బాధితులకు లక్ష రూపాయల విరాళాన్ని ప్రకాశం జిల్లా విద్యాశాఖాదికారి డి.సుబద్రా దేవీకి అందజేశారు. ఈ సంధర్భంగా జిల్లా విద్యాశాఖాదికారి మాట్లాడుతూ విరాళాలు అందించిన ప్రతీ ఒక్క ప్రైవేట్ స్కూలు మేనేజిమెంట్ వారికి ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నియోజకవర్గ ప్రైవేటు పాఠశాలల తరపున పి.సుధీర్ కుమార్ రెడ్డి, జెడ్ చంద్రశేఖర్, కె గణేష్ యాదవ్, షేక్ అచ్చుకట్ల ఖాజావలి, పి మణిచైతన్య, తదితరులు పాల్గొన్నారు.

## నలుగురు జూదరుల అరెస్టు



**(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, సెప్టెంబర్ 3)**
హనుమంతునిపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో మోరవారిపల్లి గ్రామంలో పేకాట ఆడుతున్న శిబిరంపై పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడులలో పేకాట ఆడుతున్న నలుగురు నిందితులను అదుపులోనికి తీసుకున్నట్లు ఎస్ఐ పులి శివ నాగరాజు తెలిపారు. ఈ దాడిలో వారి నుండి రూ.7,120లు, రెండు బైకులు, 4 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. అదుపులోకి తీ సుకున్న వారిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరుస్తామని ఎస్ఐ తెలిపారు.

# ఊహించని ఉత్పాతంలా వచ్చిన జల విలయమిది

### సాధారణ పరిస్థితులు నెలకొనే వరకు ప్రతి కుటుంబానికి మనమున్నామన్న ధీమా ఇస్తూ ఆత్మీయ సేవలు అందించాలి



**(షణ్ముఖ వెలుగు, , సెప్టెంబర్ 3)**
విజయవాడ 17 వ డివిజన్ అధికారులు, నాయకులు, ఆ పరిధిలోని సచివాలయాల సిబ్బందితో రివ్యూ సమావేశంలో నెల్లూరు జిల్లా కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి దిశానిర్దేశం చేశారు. డివిజన్ లో ప్రాంతాల వారిగా వరద స్థితిగతులు, నీటి తొలగింపుకు ఉన్న అవకాశాలు, బాధిత ప్రజల పరిస్థితి, వారికి అందుతున్న ఆహారం, బాధితులు ఎదుర్కుంటున్న ఆరోగ్యపరమైన సమస్యలు, అందించాల్సిన వైద్యసేవలు, మహిళలు, చిన్నారుల ఇక్కట్లు ఇలా అన్ని అంశాలపై సమీక్షించారు. స్వీయ జాగ్రత్తలు పాటిస్తూ విధి నిర్వహణ పరంగా కాకుండా మానవీయ కోణంలో సహాయ కార్యక్రమాలకు శక్తి వంచన లేకుండా పనిచేయాలని సిబ్బందికి సూచించారు. తాము వెన్నంటి ఉంటామని చెబుతూ, ఏ ఒక్క కుటుంభం ఏ విధమైన ఇబ్బందులు పడకూడదని, అర్ధరాత్రైనా అపరాత్రైనా మన ప్రభుత్వం ఉంది. మన అధికారులు ఉన్నారన్న స్పృహ ప్రతి కుటుంబ సభ్యుల్లో కల్పించాలన్నారు. ప్రభుత్వ పరంగా ఏమి చేయాలో అన్ని చేస్తామని అపత్కాలం ముగిసే వరకు ముందుండి సైనికుల్లా పనిచేయాలని ఉద్భోదించారు.

# వినాయక విగ్రహాలు పెట్టాలంటే పోలీసుల అనుమతి తప్పనిసరి

## ఎస్ఐ చౌడయ్య



**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇంచార్జి, సెప్టెంబర్ 3)**
పట్టణంలో రాబోవు వినాయక చవితి పండుగ సందర్భంగా ఎవరైన వారి వార్డుల్లో, బజారులలో వినాయకుడు విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలంటే , నిమజ్జనంకు పట్టణ పోలీసు వారి నుంచి ముందస్తుగా అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు యర్రగొండపాలెం ఎస్ఐ చౌడయ్య ప్రజలకు ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వినాయక చవితి పండుగ సందర్భంగా వినాయక మంటపం ఏర్పాటు చేయు ప్రజల కోసం ప్రత్యేకంగా ఒక సింగిల్ విండో క్లియరెన్స్ విధానం తీసుకుని వచ్చిందని, ఇంతకు ముందు వినాయక మంటపం ఏర్పాటు కోసం ప్రజలు అగ్నిమాపక శాఖ, పంచాయతీ శాఖ, విద్యుత్ శాఖ మరియు పోలీసు శాఖల నుంచి నిరభ్యంతర పత్రం తీసుకోవలసి ఉండేదని, దీనికోసం ప్రజలు ఆయా శాఖల చుట్టూ తిరగవలసి వచ్చేది. ప్రజల వెసులుబాటు కొరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ సింగిల్ విండో క్లియరెన్స్ విధానం రూపొందించినదని యర్రగొండపాలెం మండలంలో ఎవరు గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేయాలనుకున్న సింగిల్ విండో క్లియరెన్స్ తీసుకోవాలని అన్నారు. ఇందుకోసం 7995095800 నెంబర్ కు వాట్సప్లో హాయ్ అని మెసేజ్ పంపితే సింగిల్ విండో క్లియరెన్స్ కోసం విధివిధానాలను వారు మీకు పంపుతారని ఎస్ఐ చౌడయ్య తెలిపారు.

# 17న ఏపిఈజేయూ జిల్లా నూతన కమిటీ ఎన్నికలు




**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, సెప్టెంబర్ 3)**
ఆంధ్రప్రదేశ్ ఎడిటర్స్ అండ్ జర్నలిస్ట్ యూనియన్ (ఏ.పి.ఈ.జే.యూ.) నెల్లూరు జిల్లా 4వ మహా సభ సెప్టెంబర్ 17వ తేది స్థానిక రేబాల లక్ష్మీనరసారెడ్డి (జూనియర్) ఏసీ సమావేశ మందిరం, టౌన్‌హాలు ప్రాంగణం నెల్లూరులో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించనున్నట్లు శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా అధ్యక్షులు ఉడత రామకృష్ణ తెలిపారు. నగరంలో స్థానిక మహబూబ్ ఖాన్ పార్కులోని ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ కన్వీనర్ మేకపాటి మాల్యాద్రి, రాష్ట్ర కో-కన్వీనర్ గట్టుపల్లి శివకుమార్‌ల ఆదేశాల మేరకు ఈ మహాసభలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని ఎడిటర్లు, జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు, ఫోటో, వీడియో జర్నలిస్టులు యూనియన్ లకు అతీతంగా పాల్గొని మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ ఎడిటర్స్ అండ్ జర్నలిస్ట్ యూనియన్ (ఏ.పి.ఈ.జే.యూ.) లో చేరబోవువారు మహాసభకు ముందుగా నిర్వహించు సభ్యత నమోదు కార్యక్రమంలో పాల్గొని సభ్యత్వాలు పొందవలసిందిగా కోరారు. అదే రోజు మధ్యాహ్నం ఆంధ్రప్రదేశ్ ఎడిటర్స్ అండ్ జర్నలిస్ట్ యూనియన్ శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నూతన కమిటీకి ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. మా యూనియన్ ఇవ్వనున్న ఆతీథ్యం స్వీకరించి, మంచి బహుమతిని తీసుకొని మహా సభను జయప్రదం చేయవలసిందిగా అధ్యక్షులు ఉడతా రామకృష్ణ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర కో-కన్వీనర్ గట్టుపల్లి శివకుమార్, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు వెలసిరి కుమార్, రాష్ట్ర నాయకులు పిజే రమేష్ రెడ్డి, ఎస్ డి జావిద్, జిల్లా నాయకులు సరళమ్మ, డి. వరప్రసాద్, ఎస్.కే. రిజ్వాన్, కే ఉదయ్ కుమార్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బిజేపి సభ్యత్వ నమోదు పండుగ

### పెద్ద సంఖ్యలో సభ్యత్వం నమోదు చేసుకోవాలని ప్రజలకు పిలుపు.

### ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 3)**
భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం బుధవారం ఉదయం 10 గంటలకు ఒంగోలులోని గాంధీ రోడ్ నందు నిర్వహించబడునని బిజెపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్ తెలిపారు. భవిష్యత్తు భద్రంగా ఉండాలంటే బిజెపి ఒకటే శిరోధార్యమని, ప్రజలందరూ పెద్ద సంఖ్యలో విచ్చేసి బిజెపి సభ్యత్వాన్ని తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జాతీయ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు సన్నారెడ్డి సురేష్ రెడ్డి విచ్చేయుచున్నారు. కావున ఒంగోలు నియోజకవర్గంలోని భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ తప్పనిసరిగా పాల్గొనవలసిందిగా యోగయ్య యాదవ్ విజ్ఞప్తి చేశారు.

## వీధి దీపాలు వెలగని వైనం పట్టించుకోని పంచాయతీ అధికారులు



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 3)**
మండల కేంద్రమైన ఉలవపాడు రిజర్వ్ కాలనీ డాక్టర్ ప్రసాద్ హాస్పిటల్ ప్రక్క బజారులో గత నాలుగు రోజుల నుండి వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రిపూట ఆ బజారులో నడిచి వెళ్లాలంటే చీకటితోపాటు కుక్కల బెడద ఎక్కువగా ఉండడంతో ఆ రోడ్డున వెళ్లే ప్రజలు భయభ్రాంతులకు గురి అవుతున్నారు. ఇకనైనా పంచాయతీ అధికారులు మేలుకొని వీధి దీపాలు వెలిగేటట్లు చేసి సమస్యను పరిష్కరించవలసిందిగా ప్రజలు కోరుకుంటున్నారు.

## మాజీ సీఎం వైఎస్ జగన్‌ను కలిసిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 3)**
గుంటూరు జిల్లా తాడేపల్లిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని వైసిపి నెల్లూరు జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డితో చంద్రశేఖర్ రెడ్డి పలు అంశాలపై చర్చించారు.